జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 15 సంచిక 169 విశాఖపట్నం | శనివారం 05 మార్చి 2022 | 8 పేజీలు | వెల : 5.00


# పోలవరం ఖర్చు కేంద్రానిదే

## కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్



పోలవరం: ఏపీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పర్యటించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కలిసి ఆయన పోలవరంలో పర్యటించారు. పోలవరం) ప్రాజెక్టు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. దేవీపట్నం మండలం ఇందుకూరు 1లో నిర్వాసితులతో ముఖ్యమంత్రి జగన్, మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లు మాట్లాడారు. తాడువాయి పునరావాస కాలనీలో నిర్వాసితులతో ముచ్చటించారు. ప్రాజెక్టు పనుల పరిశీలన అనంతరం అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి షెకావత్ మాట్లాడుతూ.. పోలవరాన్ని వైఎస్ఆర్ ముందుకు తెచ్చారని, పోలవరాన్ని పూర్తి చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారని మంత్రి షెకావత్ తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ముందుగా 1970లో అనుకున్నారని, అప్పటి దివంగత రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముందుకు తీసుకెళ్లాలని ప్రయత్నించారని కేంద్రమంత్రి తెలిపారు. 2014 ఆంధ్ర ప్రదేశ్ విభజన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కలిసి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తుందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు వ్యయం మొత్తం కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు మొదటి దశ ఒక సంవత్సరంలో పూర్తి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని, పునరావాస నిర్వాసితులకు మంచి వాతావరణం కనిపిస్తామని కేంద్ర మంత్రి భరోసా ఇచ్చారు. నిర్వాసితులకు ఇచ్చే ఆర్అండ్ఆర్ ప్యాకేజీ లో 6.8 లక్షల నుండి 10 లక్షలు ఇస్తామన్న మాట నిలబెట్టుకుంటామన్నారు. ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ పోలవరం, ఆంధ్ర రాష్ట్రానికి ఒక జీవనాడి అని కేంద్ర మంత్రి చెప్పారు. అయితే పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తయితే ఏపీ మరింత (మిగతా 2లో..)

## పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి సిడబ్ల్యూసి మెంబర్ గా మాజీ బిసి కమిషన్ చైర్మన్ బిఎస్.రాములు

### సాదరంగా ఆహ్వానించిన పార్స్ కేంద్ర కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్యారావు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): బహుజనులకు రాజ్యాధికారం రావాలని పోరాడుతున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితిలో తాను ఒక భాగం కావాలన్న తలంపుతో ఈ సమితిలో చేరుతున్నట్లు తెలిపారు మాజీ బిసి కమిషన్ చైర్మన్ బి ఎస్ రాములు. ఈ సందర్భంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కేంద్ర కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఆయనను పార్స్ లోకి సాదరంగా ఆహ్వానించారు. శివ భాగ్యారావు మాట్లాడుతూ పార్స్ ఆశయాలు నచ్చి వాటి సాధనకు ముందడుగు వేసి పార్స్ లో చేరిన బి ఎస్ రాములు సేవలను సమితి వినియోగించుకుంటుందన్నారు. బిసి ని ముఖ్యమంత్రి ని చేయడం ,మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కాకుండా రిప్రజెంటేషన్లు ఉండాలన్న పార్స్ ముఖ్య లక్ష్యాల సాధనకై పోరాటం చేస్తామన్నారు. బి ఎస్ రాములు మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం కొరకు,రాజ్యాంగ మౌలిక లక్ష్యాల సాధన కోసం,సామాజిక న్యాయం కొరకు గత మూడు దశాబ్దాలుగా పాటుపడుతున్న వారందరినీ ఏకతాటిపైకి తెస్తున్న పార్స్ సేవలను కొనియాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజల్లోకి పార్స్ ఆశయాలు, లక్ష్యాలు చేరేలా తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బహుజన నాయకులు పాల్గొన్నారు.

## మసీదులో బాంబ్ బ్లాస్ట్

### 59మంది మృతి



ఇస్లామాబాద్: పాకిస్తాన్‌లోని పెషావర్‌లో ఉన్న మసీదులో జరిగిన బాంబ్ బ్లాస్ట్‌లో మృతుల సంఖ్య 59కి పెరిగింది. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారి సంఖ్య సైతం 65కి పెరిగిందని పెషావర్ సిటీ పోలీస్ అధికారి ఇజాజ్ అషాన్ పేర్కొన్నారు. పెషావర్‌లోని కిస్సా ఖ్వాని బజార్ ప్రాంతంలో శుక్రవారం ఈ ఘటన జరిగింది. గాయపడ్డ వారికి స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇజాజ్ అషాన్ చెప్పిన వివరాల ప్రకారం.. ఇద్దరు దుండగులు మసీదులోకి చొరబడే ప్రయత్నంలో ముందుగా డ్యూటీలో ఉన్న పోలీసులపై కాల్పులు జరిపారట. అనంతరం మసీదులో బీభత్సం సృష్టించారని తెలిపారు. శుక్రవారం ప్రార్థన జరుగుతున్న సమయంలో ఈ దాడి జరిగిందని, అయితే ఈ దాడిపై ఏ తీవ్రవాద సంస్థ ఇప్పటి వరకు స్పందించలేదని పెషావర్ పోలీసులు పేర్కొన్నారు.

## మాట నిలబెట్టుకుంటాం: జగన్



పశ్చిమగోదావరి: ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం ప్రాజెక్టు జీవనాడి అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పునరావాస పనులపై అధికారులు మరింత దృష్టి పెట్టాలని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులతో పాటు పునరావాస కాలనీలను కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో కలిసి ఆయన శుక్రవారం సందర్శించారు. క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. అనంతరం ఇందుకూరు నిర్వాసితులతో సీఎం జగన్, కేంద్రమంత్రి షెకావత్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ, పోలవరం పూర్తయితేనే ఏపీ సస్యశ్యామలం అవుతుందన్నారు. నిర్వాసితులకు కేంద్ర సాయంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సాయం అందిస్తుందని, వారి జీవనోపాధిపై కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో రూ.6.8 లక్షల నుంచి 10 లక్షలు ఇస్తామన్న మాట బెట్టుకుంటామన్నారు. వైఎస్ హయాంలో భూసేకరణలో ఎకరం లక్షన్నరకే ఇచ్చిన వారికి రూ.5 లక్షలు ఇస్తామని సీఎం వైఎస్ జగన్ తెలిపారు.

## ఆపేదెవరు..?

**నోటీసులిచ్చి వదిలేసిన ఇరిగేషన్ అధికారులు**

**కాసుల మహిమా... రాజకీయ వత్తిళ్లా..?**

(వివరాలు 2లో..)

## ఆసీస్ లెజెండ్ స్పిన్నర్ షేన్ వార్న్ హఠాన్మరణం



సిడ్నీ: ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్ షేన్ వార్న్ హఠాన్మరణం చెందాడు. 52 ఏళ్ల వార్న్ గుండెపోటుతో మరణించినట్టు తెలుస్తోంది. ప్రపంచంలోని దిగ్గజ బౌలర్లలో ఒకడిగా పేరు గాంచిన వార్న్.. ప్రపంచంలో దిగ్గజ క్రికెటర్లనే తన బౌలింగుతో ముప్పుతిప్పలు పెట్టాడు. వార్న్ థాయిలాండ్‌లోని ఓ విల్లాలో ఉండగా ఈ ఘటన జరిగింది. ఒక్కసారిగా కుప్పకూలిన వార్న్‌ను బతికించేందుకు మెడికల్ సిబ్బంది చేసిన ప్రయత్నాలు ఫలించలేదని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. 1992-2007 మధ్య కాలంలో వార్న్ 145 టెస్టులు, 194 వన్డేల్లో ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించాడు. మొత్తంగా 1001 వికెట్లు తీసుకున్నాడు. రైట్ ఆర్మ్ లెగ్ స్పిన్నర్ అయిన వార్న్ వన్డేల్లో 293 వికెట్లు పడగొట్టగా, టెస్టుల్లో 708 వికెట్లు తీసుకున్నాడు. ఇండియన్ ప్రీమియర్‌లోనూ ఆడిన వార్నర్ 57 వికెట్లు పడగొట్టాడు. రాజస్థాన్ రాయల్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించి తొలి సీజన్‌లో జట్టుకు ట్రోఫీని అందించిపెట్టాడు. టెస్టుల్లో పదిసార్లు పదికి పది వికెట్లు పడగొట్టి అత్యంత అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. (మిగతా 2లో..)

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధం..

# ప్రజల కష్టాలపై సుప్రీంకోర్టు ఆవేదన



న్యూఢిల్లీ : ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం వల్ల ప్రజలు ఇబ్బందులను అనుభవిస్తుండటం పట్ల సుప్రీంకోర్టు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. యుద్ధం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను గుర్తించినట్లు తెలిపింది. ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించింది. ఉక్రెయిన్‌లో చిక్కుకున్న భారతీయ విద్యార్థులను స్వదేశానికి రప్పించడానికి కేంద్ర ప్రభుత్వానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ దాఖలైన రెండు పిటిషన్లపై అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్లపై శుక్రవారం విచారణ జరిపింది. ఉక్రెయిన్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి రప్పించడంపై కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న చర్యల పట్ల తాను ఎటువంటి వ్యాఖ్యలు చేయబోనని జస్టిస్ రమణ చెప్పారు. ప్రభుత్వ చర్యలను అర్థం చేసుకుని, గుర్తించినట్లు తెలిపారు. ప్రజల ఆందోళన పట్ల తమకు కూడా ఆవేదన ఉందన్నారు. గతంలో జరిగిన పొరపాట్ల నుంచి మనం నేర్చుకోకుండా, (మిగతా 2లో..)

## జగన్ రైతులకు సంక్షేమ పథకాలు అమలుచేయలేదు:చంద్రబాబు



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 4: వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడేళ్లలో రైతులు ఏటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ ఎస్ ఆర్ కల్యాణ మండపం వద్ద తెలుగు తమ్ముళ్లు కోలాహలం. విజయవాడ వైపు నుంచి భారీ ర్యాలీతో ఎస్ ఆర్ కల్యాణ మండపం వద్దకు చేరుకున్నారు చంద్రబాబు నాయుడు.. టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. జాతీయ రహదారి నుంచి కల్యాణ మండపం. ప్రాంగణం వరకు ఎడ్ల బండి వచ్చారు. అనంతరం ఎన్టీఆర్ , పొటిబండ్ల రామారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం తెలుగు రైతు రాష్ట్ర సదస్సు లో పాల్గొన్న చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. రాష్ట్రం లో వ్యవసాయ శాఖ ను మూసేశారు. మిర్చి కి తెగుళ్లు వచ్చి రైతులు 4 వేలకోట్లునష్టపోయారు. మిర్చి రైతు ను పలకరించే వారు లేకుండా పోయారు. 5 ఏళ్ల టీడీపీ హయాంలో ఒక్కరోజు కరెంట్ పోలేదు. ఇప్పుడు విద్యుత్ లేక పంటలు ఎండిపోయేపరిస్థితివచ్చింది. రైతుల మోటార్ల కు మీటర్లు పెట్టి ఉరితాళ్లువేస్తున్నారు. జీతాలు ఇవ్వని సీఎం....రైతుల కరెంట్ బిల్లులుకడతారా? రైతుల సమస్యపై రైతులు కూడా సమిష్టి గాపోరాటంచెయ్యాలి. రెండేళ్లలో జగన్ శాశ్వితంగా ఇంటికి పోతాడు. టీడీపీ హయాం రైతుకు స్వర్ణయుగం. (మిగతా 2లో..)




# ఆపేదెవరు..?

## నోటీసులిచ్చి వదిలేసిన ఇరిగేషన్ అధికారులు
## కాసుల మహిమా... రాజకీయ వత్తిళ్లా..?
## ఇరిగేషన్ స్థలంలో అక్రమ షాపింగ్ కాంప్లెక్స్...
## లక్షల్లో అడ్వాన్సులు... వేళల్లో అద్దెలు
## ప్రభుత్వ భూముల్లో ప్రయివేటు వ్యక్తుల దందా..
## ప్రభుత్వ ఆదాయానికి గండి





తూర్పుగోదావరి జిల్లా: రావులపాలెం:ప్రజాపాలన ప్రతినిధి:అదిగో అక్రమ కట్టడం ఇదిగో నోటీసు, మీరు తీసేస్తారా మమ్మల్ని పీకేయమంటారా ఒకటో సారి... మూడు నెలల తర్వాత రెండోసారి.. మరి మూడో సారి...? ఉంచుతారా పీకుతారా అని సామాన్యుల ఎదురుచూపులకు షరా మాములే సమాన్యులపై జులిపించే అధికారుల కొరడా బడా బాబులముందు తలదించాల్సిందే అని రావులపాలెం లో లాంచీల రేవు కబ్జా తీరుపై నిరూపితమైందని సమాన్య ప్రజలు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పక్కా ప్రణాళికతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తూ, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో అవినీతి రహిత పాలనతో దేశంలోనే ఆదర్శ వంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పనిచేస్తుంటే రావులపాలెం లో మాత్రం అందుకు భిన్నంగా అవినీతి ఏరులై పారుతుంది దీనికి అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఈ మధ్య మండలంలో ప్రభుత్వ భూములు కబ్జా వ్యవహారాలు కొకల్లలుగా కనిపిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ పలువురు గగ్గోలు పెడుతున్నారు. రావులపాలెం ఇరిగేషన్ భూమిలో ఒక అక్రమ కట్టడానికి ఒకటి కాదు రెండు నోటీసులిచ్చారు అధికారులు.. అయినా ఏం లాభం.. నోటీసులతోనే కాలక్షేపం చేస్తూ చర్యలు తీసుకోవడానికి అధికారులు మీనవేషాలు లెక్కిస్తుండడంతో ఇరిగేషన్ స్థలంలో ఇప్పటికే పక్కా భవనం నిర్మించిన ప్రైవేటు వ్యక్తులు దర్జాగా షాపులు ప్రారంభించి కార్యకలాపాలు చేసుకుంటున్నారు. కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో ఇరిగేషన్ స్థలాన్ని ఆక్రమించి భవనం నిర్మించిన ఒక వ్యక్తి విషయంలో గత కొన్ని నెలలుగా అధికారులు అవలంబిస్తున్న ఈ నిర్లక్ష్య తీరు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. రావులపాలెం గ్రామ పరిధిలోని అమలాపురం నుంచి బొబ్బర్లంక వెళ్ళే రోడ్డులో స్థానిక కనకదుర్గమ్మ ఆలయం వద్ద ముక్తేశ్వరం కాలువను ఆనుకుని ఉన్న ఇరిగేషన్ స్థలాన్ని వి. చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తి ఆక్రమించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించినట్లు ఇరిగేషన్ అధికారులు నోటీసులో పేర్కొన్నారు. ప్రారంభంలోనే అడ్డుకోవాల్సిన ఇరిగేషన్ అధికారులు పట్టనట్టు వ్యవహరించడంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేసేసారు. వీరు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించిన ఇరిగేషన్ స్థలం బొబ్బర్లంక - ముక్తేశ్వరం ప్రధాన పంట కాలువ గట్టున ఉన్న లాంచీల రేవుగా స్థానికులు చెబుతున్నారు. జల రవాణా విస్తృతంగా జరిగే ఆ రోజుల్లో ఇక్కడ కాలువ గట్టు లాంచీల రేవుగా అధిక ప్రాధాన్యత ఉండేది. దీనికి సంబంధించి అక్కడ కొన్ని చారిత్రక ఆనవాళ్ళు కూడా ఇప్పటికీ ఉన్నాయి. అటువంటి స్థలంపై కన్ను వేసిన ప్రైవేటు వ్యక్తులు కొద్ది నెలల కాలంలోనే ఈ అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఇంత జరుగుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇదే అదనుగా పక్కా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించేసారు. ఈ ఆక్రమణల పర్వం వెలుగులోకి వచ్చినా, పలు దిన పత్రికల్లో వార్తలు వచ్చినా అధికారుల్లో గాని, ఆక్రమణదారుల్లో గానీ ఎలాంటి స్పందన లేదు. బలమైన రాజకీయ ఒత్తిళ్లే దీనికి కారణమని తెలుస్తోంది. దీనిపై గతంలో ఇరిగేషన్ ఏఈ ఏ.జి. వరప్రసాద్ పోలీసులకు, తహశీల్దార్ కు ఫిర్యాదు చేసి చేతులు దులుపుకున్నారు. వివరణ అడిగేందుకు విలేకరులు ప్రయత్నాలు చేసినా అందుబాటులో లేకుండా పోయారు. దీంతో తహశీల్దార్ వివివి సత్యనారాయణను ప్రశ్నించగా, ఇరిగేషన్ ఏఈ తమ సాయం కోరితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. మరి ఇరిగేషన్ ఏఈ ఎందుకు ముందుకు రావడం లేదనేది అర్థం కాని విషయం. తహశీల్దార్ ద్వారా ఇరిగేషన్ ఏఈని వివరణ కోరగా నోటీసులు ఇచ్చామని, ఆక్రమణలు తొలగిస్తామని చెప్పుకొచ్చారు. ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిన దగ్గర నుంచి చూస్తే 2021 ఆగస్టు 13వ తేదీన ఏఈ ఆక్రమణదారునికి తొలి నోటీసు జారీ చేశారు. సదరు ఇరిగేషన్ స్థలంలో ఎలాంటి అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని లేనియెడల తమ శాఖ ఆధ్వర్యంలో తొలగిస్తామని హెచ్చరించారు. అయితే వారు తొలగించలేదు, వీరు చర్యలూ తీసుకోలేదు. దీనిపై పత్రికల్లో కథనాలు రావడంతో కథనాలపై స్పందించక పోగా వివరణ కోరేందుకు ప్రయత్నించిన పలువురి పై ఇరిగేషన్ ఏ ఈ వరప్రసాద్, డి.ఈ రాంబాబు, ఎదురు తిరిగి దెబ్బలాడంతో ఆవక్కవ్వడం వారి వంతయ్యింది . అయితే దీనిపై కూడా ఎలాంటి కదలిక రాలేదు. అధికారులు కూడా చర్యలకు దిగలేదు. ఈ లోపు సదరు భవనానికి విద్యుత్ కనెక్షన్లు, రంగులు, హంగులు కూడా పూర్తి చేసి వ్యాపారాలు ప్రారంభించేసారు. పత్రికల్లో మాత్రం అలుపెరుగగకుండా వార్తలు వస్తుండడంతో మళ్ళీ 3 నెలలకు మేల్కొన్న ఇరిగేషన్ ఏఈ డిసెంబర్ 14వ తేదీన మళ్ళీ పాత పాట పాడుతూ నోటీసు ఇచ్చారు. ఇది జరిగి మళ్ళీ నెల రోజులు కావస్తున్నా అసలు పట్టింపే లేదు. అధికారుల నోటీసులు ఏమయ్యాయో అంతు చిక్కని విషయం. పేదవాడి గూడుకు ఉన్న రూల్స్ బడా బాబుల ఆక్రమణలకు ఉండవా అనేది అంతు చిక్కని ప్రశ్నగా మిగిలింది.. రాజకీయ వత్తిళ్లో, కాసుల మర్మమో తెలియదుగానీ స్థానికులనుండి మాత్రం తీవ్రస్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి.. ఇదే అదునుగా పలువురు ఖాళీగా ఉన్న ఇరిగేషన్ భూములపై కన్నేసినట్లు తెలుస్తోంది, ఒకవేళ అధికారులే అడ్డొస్తే వంక చూపించడానికి కళ్లెదురుగానే ఎన్నో అక్రమాలు ఉన్నా మేమే కనబడుతున్నామా అని ప్రశ్నించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.. అలాగే దేవరపల్లి శివారు గంధం వారిపాలెం లోకూడా ప్రయివేటు వ్యక్తులు లేఅవుట్ ఏర్పాటు చేసుకుని ప్రభుత్వభూమిని సైతం కబ్జా చేసి రోడ్డు నిర్మించుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోడ్డుకు అడ్డుగా ఉన్న ప్రభుత్వ వాటర్ ట్యాంక్ పంప్ హౌస్ ను సైతం కూలగొట్టారని దీనిపై స్థానికులు సైతం ఆందోళన చేసి ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసికెళ్లినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రావులపాలెం మండల పరిధిలో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జా ఘటనపై జిల్లా కలెక్టర్ హరికిరణ్ దృష్టి సారించి ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు.

## అమరావతి విజయం
## పాలకులకు చెంపపెట్టు వంటిది

**ఇనగంటి జగదీష్ బాబు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి**




చిలకలూరిపేట:(ప్రజా పాలన)రాజధాని అమరావతి విషయంలో వైసీపీ నాయకులు దోబూచులాటకు హైకోర్టు తెరదించిందని, ఆంధ్రప్రదేశ్ ప్రజల న్యాయమైన కోర్కెను హైకోర్ట్ స్పటమైన తీర్పును వెలువరించిందని రాష్ట్రం తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఇనగంటి జగదీష్ బాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని ముఖ్యమంత్రి, మంత్రులు, స్పీకర్, ఎమ్మెల్యేలు, ఎంపీలు తీరు మార్చుకుని పరిపాలన సాగించాలని ఆయన హితవుపలికారు. అమరావతి మహిళ రైతులపోరాట పటిమ ఉద్యమంతో ,కోర్టు ఆదేశాలతో జగన్మోహన్ రెడ్డికి తలదించుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, బీజేపీ, టీడీపీ, జనసేన, పార్టీలు ముక్తకంఠంతో అమరావతినే రాజధానిగా కొనసాగించాలన్న డిమాండ్ ఫలించిందని ఆనందం వ్యక్తం చేశారు.రైతులకు, కార్మికులకు, కర్షకులకు, దళితులకు, మైనారిటీలకు, మీడియా వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మహిళా రైతులను పోలీసులత ఉక్కుపాదంతో అనగదొక్కాలని చూసిన ప్రభుత్వం, చిట్టచివరకు ముడుముక్కలాట ప్రారంభించి కోర్టు ముందు బొక్కబోర్లా పడిందని ఏద్దేవా చేశారు.రైతులపై అనేకరకాల వత్తిడులు, అవమానాలు, అక్రమ కేసులు, ఎట్రాసిటీ కేసులు మోపారని పాలకులకు రాజ్యాంగం మీద గౌరవం లేకపోవడమే వల్లనే ఇదంతా చేశారని, హైకోర్టులో అమరావతి రాజధాని రైతులకు ఇచ్చిన తీర్పే చెంపపెట్టు వంటిదని అన్నారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని ఈ తీర్పుతో తేటతెల్లమైందని ఇనగంటి జగదీష్ బాబు అన్నారు. తీర్పు సారాంశం..

## ఐ-టిడిపి కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి "పేట" నియోజకవర్గ ఐ-టిడిపి శ్రేణులు



చిలకలూరిపేట:(ప్రజా పాలన)తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మరియు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో, మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం యందు ఏర్పాటు చేసిన ఐ-టిడిపి కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి, చిలకలూరిపేట నియోజకవర్గం నుండి ఐ-టిడిపి కార్యవర్గ సభ్యులు 240 మంది చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి మంగళగిరి ఐ-టిడిపి కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి తరలివెళ్లడం జరిగింది. పార్టీ కార్యాలయం యందు, నందమూరి తారక రామారావు విగ్రహానికి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరీముల్లా , పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర కార్యదర్శి భీమవరపు సుబ్బారావు ,ఆర్.కె ఆసుపత్రి అధినేత డాక్టర్ రామకృష్ణ , పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్ , మారెళ్ల ఇందిరా , పార్టీ కార్యాలయం నుండి బయలుదేరిన ఐ-టిడిపి శ్రేణులకు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

## జిల్లాకేంద్రం కొరకు 32 వ రోజు కొనసాగిన దీక్షలు



నరసాపురం, మార్చి 4 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో 32 వ రోజు శుక్రవారం పట్టణానికి చెందిన స్వయంకృషి ఆటో యూనియన్ మరియు క్రాంతి ఆటో యూనియన్ సభ్యులు కుంకటి వీర వెంకటస్వామి, గూడూరి ఏడుకొండలు, బద్దా ఎలిషా, రేవులగడ్డ రాజేష్, రావి రాంబాబు, మల్లిపూడి నాగేశ్వరరావు, కరోతి రాంబాబు, ఎండి మస్తాన్ షరీఫ్, పాలపర్తి లెనిన్ కుమార్, ఎస్.కె అలీషా తదితరులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. వీరికి మద్దతుగా అఖిలపక్ష జేఏసీ నేతలు నెక్కంటి సుబ్బారావు, పొత్తూరి రామరాజు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, కోటిపల్లి సురేష్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆరేటి మృత్యుంజయరావు, పోలిశెట్టి సాంబ, జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడ రవీంద్రనాథ్, కోటిపల్లి కన్నబాబు, తాడివాడ రమేష్ తదితరులు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జేఏసీ నేతలు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా జిల్లాల పునర్విభజనను ప్రభుత్వం ప్రకటించగా కొన్ని దశాబ్దాలుగా సబ్ డివిజన్ కేంద్రంగా కొనసాగుతూ అన్ని విధాలుగా వెనుకబడిన ప్రాంతమైన నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించకపోవడం దారుణమని దీనిపై గడిచిన నెల రోజులుగా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ఉద్యమం చేస్తున్నారని ఈ ప్రాంత ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం ఇప్పటికైనా జిల్లా కేంద్రంపై పునరాలోచన చేసి తక్షణమే నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## నటుడు మోహన్ బాబును అరెస్ట్ చేయాలి



ఉండి, మార్చి 4 (ప్రజాపాలన ప్రతినిధి) : నాయి బ్రాహ్మణ హెయిర్ డ్రసర్ ను కులంపేరుతో దూషించి అతనిపై తప్పుడు కేసులు బనాయించి నాయి బ్రాహ్మణ కులాన్ని దారుణంగా అవమానించిన నటుడు మోహన్ బాబు, మంచు విష్ణులను వెంటనే అరెస్టుచేసి చట్ట ప్రకారం వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు ఉండి నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉండిలోని బార్బర్ షాపులను మూసివేసి నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఉండి నాయి బ్రాహ్మణ సేవాసంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సంఘ అధ్యక్షుడు మల్లువలస రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో పలువురు నాయి బ్రాహ్మణ నాయకులు మాట్లాడుతూ సినీనటుడు మోహన్ బాబు వద్ద సుమారు13 సంవత్సరాల నుండి హెయిర్ డ్రెసర్ గా పనిచేస్తున్న వ్యక్తిని కేవలం ఒకరోజు పనికి రాలేదనే నెపంతో కక్షపూరితంగా అతనిని కులం పేరుతో దూషించి అతనిపై తప్పుడు కేసులు బనాయించడం అన్యాయమని పేర్కొన్నారు. మోహన్ బాబు అతని కుమారుడు విష్ణులను వెంటనే అరెస్ట్ చేసి నాయిబ్రాహ్మణులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మోహన్ బాబు క్షమాపణ చెప్పేవరకు బీసీ యువత మంచు వారి సినిమాలకు దూరంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు మల్లువలస వీరవెంకట సత్యనారాయణ ,ముత్యాలపల్లి రాంబాబు, మల్లువలస అప్పారావు, మల్లువలస చిన్న దుర్గారావు, ముత్యాలపల్లి సత్యనారాయణ, తాతయ్య ,యేసు, వీర్రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదగా ట్రై సైకిల్ అందజేత

నరసరావుపేట.ప్రజాపాలన :గోపిరెడ్డి ఛారిటీస్ ఆధ్వర్యంలో దాతలు బత్తుల విష్ణువర్ధన్ రావు , బత్తుల ఆది నాగమణి బహుకరించిన ట్రై సైకిల్ ను శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదగా 11వ వార్డ్ కి చెందిన షేక్ బాషా సతీమణి కి ట్రై సైకిల్ ను అందజేయడం జరిగింది.గుంటూరు రోడ్డు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బత్తుల విష్ణువర్ధన్ రావు ,కొత్తూరు కిషోర్ బాబు ,ద్వారక వాసు , తదిరులు నాయకులు పాల్గొన్నారు.



"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-

4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-


స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు
ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
Cell No. 9110795033
మా అకౌంట్ వివరాలు :

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 05, మార్చి 2022

# వ్యవస్థకు వైద్యం అవసరం!

అనుకోకుండా ఎదురైన పరిణామాలతో అంతర్గతంగా ఉన్న లోపాలు బయటపడడమంటే ఇదే. ఉక్రెయిన్‌లో తలెత్తిన సంక్షోభం, మన విద్యార్థుల ఇక్కట్లు హఠాత్పరిణామాలు. కానీ, ఆ దెబ్బతో ఒక్కసారిగా మన దేశంలో వైద్య విద్యావ్యవస్థలోని లోటుపాట్లు చర్చకు వచ్చాయి. మన దేశం నుంచి వేల సంఖ్యలో విద్యార్థులు విదేశాలకు వెళ్ళి మరీ వైద్యవిద్యను అభ్యసించాల్సిన అగత్యం ఎందుకు వస్తోందనే అంశంపై దృష్టి పడేలా చేశాయి. సరైన చదువు కోసం మన విద్యార్థులు అంతంత దూరాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా ఉండాలంటే ప్రభుత్వం ఏం చేయాలనే దానిపై చర్చను ముందుకు తెచ్చాయి. ప్రాణాలు అరచేత పట్టుకొని ఉక్రెయిన్ నుంచి బయటపడ్డ వేలాది విద్యార్థుల చదువులు కొనసాగే మార్గమేమిటో చూడాల్సిన బాధ్యతను ప్రభుత్వం మీద పెట్టాయి. బోలెడన్ని వైద్య కళాశాలలతో ఐరోపాలో నాలుగో స్థానం ఉక్రెయిన్‌ది. 2020లో దాదాపు 158 దేశాల నుంచి 75 వేల మంది ఉక్రెయిన్‌కు చదువుకోవడానికి వెళితే, వారిలో 24 శాతం మంది మనవాళ్ళే. ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఫలితంగా అక్కడ చదువుతున్న దాదాపు 20 వేల మంది భారతీయ విద్యార్థులు ఇక్కట్ల పాలయ్యారు. మన దేశంలో వైద్యవిద్య పరిస్థితులు ఎంత దయనీయంగా ఉన్నాయో తెలిసొచ్చింది. ఆ మాటకొస్తే, ప్రతి ఏటా మన దేశం నుంచి 20 నుంచి 25 వేల మంది విద్యార్థులు మెడిసిన్ చదువు కోసం విదేశాలకు వెళ్ళాల్సి వస్తోంది. దీనికి కారణం లేకపోలేదు. మన దేశంలో డాక్టర్ చదువులు చదువుదామని కోరుకుంటున్నవారితో పోలిస్తే, కాలేజీలు, వాటిలో సీట్లు చాలా తక్కువ. ఎంబీబీఎస్ చదువుకోవాలంటే 286 ప్రభుత్వ కళాశాలలు, వాటికి దాదాపు సమానంగా 276 ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి. మొత్తం 562 కాలేజీల్లో కలిపినా ఉండే సీట్లు 90 వేలు. కానీ, అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో వైద్యవిద్యను అభ్యసించడానికి అర్హత కోసం ఒక్క 2021లోనే 16.1 లక్షల మంది 'నేషనల్ ఎలిజబులిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్' (నీట్)కు దరఖాస్తు చేసుకున్నారు. అంటే గిరాకీ, సరఫరాల మధ్య ఎంత అంతరముందో అర్థమవుతోంది. ఇక, ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల మధ్య ఫీజుల్లో తేడా హస్తిమశకాంతరం. విద్యార్థులకు అదో పెద్ద అడ్డంకి. మన ప్రభుత్వ వైద్యకళాశాలల్లో ఫీజు రూ. 67 వేల దగ్గర మొదలై 3 లక్షల దాకా ఉంటుంది. ప్రైవేట్ కాలేజీల్లో నాలుగున్నరేళ్ళ ఎంబీబీఎస్‌కి 80 లక్షల నుంచి కోటి రూపాయలు అవుతుంది. చైనా, రష్యా, ఉక్రెయిన్, బెలారుస్ లాంటి దేశాల్లో ఇవే కోర్సులు చౌకగా రూ. 20 నుంచి 40 లక్షల్లో అందుబాటులో ఉంటాయి. కొన్నిచోట్ల 25 లక్షలకే కోర్సు పూర్తయిపోతుంది. మన దగ్గరి సీట్ల కొరత, ఫీజుల మోత, అక్కడి తక్కువ ఫీజుల రీత్యా వేల మంది ఏటా విదేశాలకు వెళ్ళి చదువుకుంటున్నారు. విదేశాలకు వెళ్ళే 25 వేల మంది భారతీయ వైద్య విద్యార్థుల్లో దాదాపు 60 శాతం చైనా, రష్యా, ఉక్రెయిన్‌లకే వెళుతున్నారు. అక్కడ చదువుకోవాలంటే, స్థానిక భాషలు నేర్చుకోవాలి. తీరా చదువుకొని ఇండియాకు తిరిగొచ్చాక, ఇక్కడ డాక్టర్‌గా ప్రాక్టీస్ చెయ్యాలంటే కఠినమైన స్క్రీనింగ్ పరీక్షలో పాసవ్వాల్సి ఉంటుంది. 18 నుంచి 20 శాతమే ఆ పరీక్షలో గట్టెక్కుతున్నారు. ఇన్ని ఇబ్బందులున్నా సరే, మనవాళ్ళు సదరు విదేశీ వైద్యవిద్యకే ఓటేస్తున్నారు.మన దగ్గర ప్రతిభావంతులైన పిల్లలకూ సీట్లు దొరకని పరిస్థితి. ఉక్రెయిన్‌పై రష్యా దాడిలో అన్యాయంగా ప్రాణం పోయిన భారతీయ వైద్య విద్యార్థి నవీన్ సైతం అత్యధిక మార్కులొచ్చినా, ఇక్కడ ప్రభుత్వ సీటు రాకనే తక్కువ డబ్బుతో చదువుకోవచ్చని అక్కడకు వెళ్ళారన్నది గమనార్హం. కొత్తగా 16 ప్రభుత్వ వైద్య కళాశాలలతో ప్రతిభావంతులకు వైద్యవిద్యను అందుబాటులోకి తీసుకు రావడానికి ఏపీ సర్కారు లాంటివి చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నాయి. అయితే, దేశవ్యాప్తంగా అన్ని చోట్లా ఇలాంటివి జరిగితే తప్ప సమస్య పరిష్కారం కాదు. నిజానికి, చిన్నాచితకా దేశాలకు వెళ్ళే పని లేకుండా, ఇక్కడే వైద్యవిద్యను అభ్యసించడానికి వీలుగా క్రియాశీలక పాత్ర పోషించాలంటూ ప్రధానమంత్రి మోదీ గత వారం మన కార్పొరేట్ సంస్థలను అభ్యర్థించారు. అలాగే, వైద్యవిద్యలో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించేలా విధానాలు రూపొందించాల్సిందిగా రాష్ట్రాలకు పిలుపునిచ్చారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి మధ్యతరగతి తల్లితండ్రులు కడుపుకట్టుకొని దాచిన కష్టార్జితంతో, ఎన్నో ఆశలు మూటగట్టుగొని ఉక్రెయిన్‌లో చదువు కోసం వెళ్ళి, మరికొద్ది నెలల్లో కోర్సు పూర్తి కావాల్సిన విద్యార్థులు తాజాగా తిరిగొచ్చిన కథలు చదువుతుంటే గుండె చెరువవుతుంది. ఎప్పటికైనా వారు మళ్ళీ అక్కడకెళ్ళి కోర్సు పూర్తి చేయగలుగుతారా? భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిన అలాంటి భారతీయ విద్యార్థులకు ఇక్కడ ఏదైనా టెస్ట్ పెట్టి, లేదంటే అక్కడి క్రెడిట్స్‌ను ఇక్కడకు బదలీ చేసి మెడికల్ కోర్స్ పూర్తి చేసే అవకాశాన్ని కేంద్ర సర్కారు పరిశీలించాలి. ప్రభుత్వ, ప్రైవేట్ విద్య మధ్య భారీ అంతరాన్ని పూడ్చే పని తక్షణం మొదలుపెట్టాలి. జీడీపీలో 6 శాతం విద్యారంగానికి పెట్టాలని జాతీయ విద్యా విధానమే చెబుతున్నా, వర్తమాన ఆర్థిక వత్సరంలో అది 3.1 శాతమేనని ఆర్థిక సర్వే చెబుతున్న చేదు నిజాన్ని గుర్తించాలి. దిద్దుబాటు చర్యలపై దృష్టి పెట్టాలి. ప్రైవేట్ కళాశాలల ఏర్పాటుకు వెసులుబాట్లు కల్పించవచ్చు. జబ్బలు చరుచుకొనే 'ఆత్మ నిర్భర భారత్'ను విద్యారంగానికీ వర్తింపజేయాలని గ్రహించాలి. భారత్‌లోనే అంతర్జాతీయ నాణ్యతతో డాక్టర్లు తయారయ్యేలా చూడాలి. ఉక్రెయిన్ సంక్షోభం మన ఉన్నత విద్యా వ్యవస్థకు మేలుకొలుపు. ఇకనైనా పాలకులు నిద్ర లేస్తే మంచిది. కళ్ళు మూసుకొని, నిద్ర నటిస్తేనే కష్టం!

# తెలుగు ఆనకట్టల దురాక్రమణ చెల్లదు





న్యాయాన్యాయాలు ఆలోచించకుండా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో కృష్ణా గోదావరి నదులపై అన్ని ప్రాజెక్టులను స్వాధీనం చేయాలని ఆదేశిస్తూ ఢిల్లీ ప్రభువులు రాజపత్రం జారీ చేసారు. కనీసం సాధ్యాసాధ్యాలను కూడా కేంద్రం ఆలోచించలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు తీవ్ర చిక్కులు తెచ్చిపెడుతూ జలశక్తి మంత్రిత్వశాఖ (నీటి వనరులు, నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవ విభాగం) గత జూల్కై 15న న్యూఢిల్లీ నుంచి నెం.ఎస్.ఒ.2842 (ఇ) పేరుతో ఒక నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఏడేళ్ళ తమ పాలనకు అనుగుణంగానే కేంద్రం ఇక్కడ తన అధికార పరిధిని నిర్ణయించింది. అంటే వారి ఉద్దేశం ప్రకారం ఇక్కడ 'అధికార పరిధి' అంటే అర్థం. హైడల్ జనరేషన్‌తో సహా అన్ని ప్రాజెక్టుల నిర్వహణను బదిలీ చేయడమే. కేవలం బదిలీ మాత్రమే కాదు మొత్తం ఈ ఆస్తులను ఆంధ్రప్రదేశ్, తెలంగాణల నుంచి అపహరించి తన నియంత్రణలోకి తెచ్చుకుంటోంది. నదీ జలాల నిర్వహణ బోర్డుల పేరుతో ఈ జలాక్రమణకు పాల్పడింది. జీవనదులను, వాటిపై ఆనకట్టలను, వాటికింద ఆయకట్టులను కాపాడుకోలేకపోతే తెలుగు రాష్ట్రాల సార్వభౌమత్వానికే అవమానం. కృష్ణ, గోదావరి నదీ జలాల నిర్వహణ బోర్డులు (కెఆర్ఎంబి, జిఆర్ఎంబి) అధికార పరిధిని నిర్వచించే సాకుతో నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం రాష్ట్రాలకు ఉన్న అన్ని అధికారాలనూ, వారి పాలనాశక్తిని లాగేసుకుంది. వాటిని బోర్డులకు అప్పగించింది. అన్ని సాగు నీటి ప్రాజెక్టుల (కృష్ణా ప్రాంతంలోని 35, గోదావరి పరిధిలోని 71)పై రాష్ట్రాలకు ఉన్న అన్ని రకాల అధికారాలను కేంద్రం మింగేయడంపై ఇప్పుడు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంలో రాష్ట్రాలకు ఎలాంటి అధికారాలను మిగల్చని కేంద్రం వాటి మీద బాధ్యతలను మాత్రం మోపడం విచిత్రం. బోర్డులకు ఛైర్మన్‌లను నియమించడం లేదా ఇవి ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండా రెండు రాష్ట్రాలకు చెందిన ఇంజినీర్లు, సిబ్బందిని అనర్హులుగా ప్రకటించిన ఈ నోటిఫికేషన్ ఈ అధికారులను నియమించే అధికారాన్ని కేవలం కేంద్రానికి కట్టబెట్టింది. అంటే కృష్ణా, గోదావరి జలాలు ఇక కేంద్రంలోని పెద్దలు, వారి కనుసన్నల్లో మెలిగే ఇంజినీర్ల సొంతమన్నమాట. వారి రాజకీయ బాస్‌ల ఇష్టానుసారం ఇక చర్యలు ఉంటాయనుకోవాలా?. రెండు ప్రధానమైన నదులపై నియంత్రణను కేంద్రం గుప్పిట్లో పెట్టుకోనుంది. నదులపై, నీటిపై, రాష్ట్రాలకు హక్కులు ఇక గుండు సున్నాయేనా?సమర్థంగా పని చేసేందుకుగాను బోర్డులకు ప్రారంభ నిధిగా రూ.400 కోట్లు చొప్పున డిపాజిట్ చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. అవసరమైన అదనపు నిధులను బోర్డులు డిమాండ్ చేసిన 15 రోజుల్లోగా ఇవ్వాలని కూడా గెజిట్ పేర్కొంది.ఈ ప్రాజెక్టుల కోసం సుదీర్ఘకాలంగా లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేసిన రాష్ట్రాలు ఇప్పుడు తమ సొమ్మును, సిబ్బందిని, ఆస్తులను, ప్రాజెక్టులను, నిర్వహణా అధికారాలను, నియంత్రణను అన్నింటినీ వదులుకోవాల్సిందే. అధికారాలన్నీ కేంద్రానికి, అన్ని బాధ్యతలు లేదా అప్పులు మాత్రం రాష్ట్రాలకి. ప్రాజెక్టుల నిర్వహణ కోసం రెండు రాష్ట్రాలకు ఎలాంటి ఆదేశాలన్నైనా ఇచ్చే అధికారం రెండు బోర్డులకూ ఉందట. వాటికి రాష్ట్రాలు తలొగ్గడం తప్ప చేసేదేమీ లేదట. తమ ఆదేశాలను అమలు చేసేందుకు బోర్డులకు పూర్తి అధికారాలను ఇచ్చారట. "ప్లాంట్‌కు సంబంధించిన యంత్ర పరికరాలు, స్టోర్స్, వాహనాలు మొదలైన ఆస్తులన్నీ కెఆర్ఎంబి, జిఆర్ఎంబీకే చెందుతాయి. ఈ కెఆర్ఎంబి, జిఆర్ఎంబీ అధికార పరిధికి సంబంధించి ఎలాంటి సందేహం తలెత్తినా కేంద్రం నిర్ణయమే అంతిమం" అని ఈ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఆమోదం లభించని ప్రాజెక్టులకు ఆరు నెలల్లోగా ఆమోదం సాధించేందుకు రాష్ట్రాలు ప్రయత్నించాలి. ఆమోదం లభించని అన్ని ప్రాజెక్టుల్లోనూ కొనసాగుతున్న పనులను రెండు రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నిలిపివేయాలి. ఆరు నెలల్లోగా ఆమోదం లభించకపోతే ఈ ప్రాజెక్టులు పనిచేయకుండా ఆపేయాలి. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు కారణమైనప్పటికీ అన్ని అనామోదిత ప్రాజెక్టులను నిలిపివేయక తప్పదు. కేంద్రం వీటికి ఎలాంటి బాధ్యత వహించదు అని ఈ గెజిట్ నిరంకుశంగా నిర్దేశిస్తున్నది.కేంద్రానికి ఈ పెత్తనాన్ని కట్టబెడుతున్నది ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం%--%2014 అని అంటున్నారు. ఈ చట్టం ప్రకారం కేంద్రానికి రెండు నదీ జల బోర్డుల ఏర్పాటుకు, వాటి అధికార పరిధిని నిర్ణయించేందుకు అవకాశం ఉంది. ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే ఈ బోర్డులు 2014లోనే ఏర్పడ్డాయి కానీ వాటి అధికార పరిధి గురించిన ఆలోచనలు మాత్రం 2020లో మాత్రమే పొడసూపాయి. ఈ చట్టంలో ఎక్కడా నదులను, వాటిపై ప్రాజెక్టులను ఢిల్లీకి అప్పగించాలని కానీ, ఢిల్లీకి ఆ విపరీత అధికారాలున్నాయని కానీ ఎక్కడా చెప్పలేదు. ఈ రాజపత్రం ప్రకారం ఇక రాష్ట్రాలు తమ సార్వభౌమాధికారాన్ని ఢిల్లీ చక్రవర్తి పాదాల ముందు అన్యాక్రాంతం చేయాల్సిందేనట. ఏ రాష్ట్రంలోనూ ఏ నదీమీద చేయని దౌర్జన్యం తెలుగు జీవనదులమీద సాగించడం దురదృష్టకరం. ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఈ దురాక్రమణ గెజిట్ తీవ్ర జలసంక్షోభం సృష్టించే ప్రమాదం ఉంది. తెలంగాణ రాష్ట్రం తొమ్మిది ప్రాజెక్టులను చేపట్టింది, అందులో నాలుగు దాదాపుగా పూర్తయినాయి. 36 లక్షల 53వేల ఎకరాల ఆయకట్టు అందుబాటులోకి వచ్చేందుకు ఈ ప్రాజెక్టులను చేపట్టింది. ఇప్పటికి 7 లక్షల 53 వేల ఎకరాలకు నీరు అందుతున్నది. ఈ గెజిట్ వల్ల మొత్తం అన్ని ప్రాజెక్టులు ఎక్కడికక్కడ నిలిచిపోవాల్సిందే. మొత్తం 70 వేల కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టులు నిర్మాణమవుతున్నాయి. అందులో రూ.37 వేల కోట్లు ఖర్చుచేసిన తరువాత కేంద్రం ఈ ప్రాజెక్టులన్నీ నాకిచ్చేయ్, నోరుమూసుకొని పక్కకు తప్పుకో అంటే ఏమన్నట్టు? వాహనాలు, పనిముట్లు, కార్యాలయాలు, కాగితాలు, భవనాలు, ఉద్యోగులు అన్నీ వారికి అప్పగించాలట. ఈ ప్రాజెక్టుల నిర్వహణకు ఏడాదికి 200 కోట్ల రూపాయల చొప్పున చెల్లించాలట. దారుణం అంతటితో ఆగలేదు. కేంద్రం అనుమతి లేని ప్రాజెక్టులు ఎక్కడికక్కడే నిలిపివేస్తారట. అంటే 37 వేలకోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టిన తెలంగాణ ప్రాజెక్టులను స్వాధీనం చేసుకుని కేంద్రం వాటిని నిలిపివేస్తుందన్నమాట. వారే అనుమతించాల్సిన బాధ్యత వదిలేసి, నువ్వే మా దగ్గరనుంచి అనుమతులు తెచ్చుకో అనడం, లేకపోతే ప్రాజెక్టులు ఆగిపోతాయనడం శత్రువులైనా చేస్తారా? అందువల్ల ఏడున్నర లక్షల ఎకరాలకు నీరు అందకపోతే వచ్చే సంక్షోభాన్ని ఎవరు ఎదుర్కొంటారు? నగంలో ఆగిన ప్రాజెక్టులను మళ్లీ ఎవరు పూర్తి చేస్తారు? వాటిపై పెట్టిన ఖర్చులు ఎవరు భరిస్తారు? వీటికోసం తెచ్చిన అప్పులు ఎవరు తీర్చుతారు?

ఈ ప్రాజెక్టులు కేవలం సాగునీటికోసమే కాదు. 12 జిల్లాలలో కోటి 80 లక్షల మందికి తాగు నీరు కూడా ఇస్తున్నాయి. ఇవి ఆగిపోతే, తాగే నీళ్లుకూడా రావు. ఇంతెందుకు, మన భాగ్యనగరానికి తాగు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కూడా ఆగిపోతే నగరవాసులకు తాగడానికి నీళ్లుండవు. అప్పుడు ఢిల్లీ నుంచి తాగే నీటి టాంకర్లు పంపిస్తారా? ఆయా ప్రాజెక్టులకోసం లక్షా 20 వేల ఎకరాల భూములకు నష్టపరిహారం ఇచ్చి సేకరించి పెట్టుకున్నారు. వీటిని ఏం చేయాలో గెజిట్‌లో లేదు.

రాజ్యాంగంలో అధికారాల విభజన ప్రకారం నీళ్లు రాష్ట్రాల అంశం. కానీ కేంద్రం ఉమ్మడి జాబితాలోని అంతర్రాష్ట్ర నదుల అంశంపైన ఉభయులకు ఉండే పరిధిని వాడుకుంటూ, ఏపీ పునర్విభజన చట్టం-2014లోని నియమాలకు వక్రభాష్యం చెబుతోంది.

# నీలి విప్లవం కోసం

పెద్దలారా, సోదరులారా
ఒక్క క్షణం ఆలోచిద్దామా?
ఒక్కసారి మనం కూడా
అడుగులేద్దామా?

ఘనతంత్రం రోజున
జడ్జి గారి నిర్వాకం
అదొక వర్ణ తంత్రం !
అందుకే ఆత్మగౌరవం
అట్టుడికింది,
లక్షలాది గుండె చప్పుళ్లై జనసంద్రంగా
ఉప్పెనైంది
ఒక్కటైంది నీలి జెండాల విప్లవంగా
బెంగళూరు మహానగరమంతా!

ముఖ్యమంత్రే నడిచొచ్చి వినతిపత్రం
స్వీకరిస్తే
నివ్వెర పోయింది దేశమంతా!
"ఇదే నడుస్తున్న నీలి చరిత్ర
గాయపడిన కులాల ఘనసత్తా!"

దీన్నేకదా మనం పొగడుతున్నాం, ఉ
ప్పొంగిపోతున్నాం. వారిని
చూసి గర్వంగా చెప్పుకుంటున్నాం!

మనమూ ఇవొక్కసారి
గుర్తు చేసుకుందామా
అంటిన మరకల్ని...
ఉద్యమాల పురిటిగడ్డ
మూలవాసుల పోరుగడ్డ హైదరాబాద్
నడిరోడ్డుపై అంబేద్కర్ విగ్రహాన్ని
తొలగిస్తే రోడ్డుపక్కన దీనంగా పడదోసి
ఎన్నేళ్ళవుతోంది? ఇంకెన్నాళ్ళిలా?

125 అడుగులతో ఆయనకో విగ్రహం
అదెక్కడో కనిపించదేమి?
ఏమైనవన్నా
మంత్రి పదవుల్లో, అధికారిక హోదాల్లో
ఎస్సిలకు అవకాశాలు?
ఇదేం విడ్డురం
ఏకంగా ముఖ్యమంత్రే రాజ్యాంగాన్ని
మార్చాలని
పదే పదే చెబుతున్నా... ఏవీ నిలువరించే
గొంతులు ?

దాడులు దౌర్జన్యాలు హత్యలు
వివక్షలెన్నో జరుగుతున్నా
ఎక్కడున్నాం మనం ?
యూనివర్సిటీ విద్యార్థులపై వేధింపులు
జులుంలు
మేధావులే చేస్తున్నా మౌనమేల?

సబ్ ప్లాన్ నిధులన్నీ పక్కదారి
పడుతున్నాయ్ కదన్నా?
ప్రభుత్వంలో కొలువులు , నియామకాలు
నిలిపేసి
ఔట్ సోర్సింగ్ పేరుచెప్పి
అరకొర లిస్తుంటే అనాదల్లా
ఈ జోలెపట్టు డేమిటీ
మన బంగరు తెలంగాణలో?

1000కోట్లు ఖర్చు పెట్టి
సమతమూర్తి ప్రాజెక్ట్ చకచకమని
కట్టింద్రు దేశమంతా మొక్కుతుంటే
ప్రశ్నించే గొంతులేవీ ? నిలదీసే శక్తులేవీ?
నినదించే చర్యలేవీ?

విఘ్నులం, జ్ఞానులం, కొలువుల్లో
పదవుల్లో సల్లంగా ఉన్నోళ్ళం,
నిన్న మొన్న తరాలకు
వారసులం ప్రతినిధులం..
మనమెక్కడున్నాం?

ఉన్నత వర్గాలన్నీ నిరంతరం
శ్రమిస్తుంటే, వాళ్లంతా ఒక్కటై
ఒకటే ఒక లక్ష్యమౌతుంటే
మన ఐక్యత మన లక్ష్యం నినాదాల్లో
మురుగుతుంటే
ఏం చేస్తున్నాం?

బెంగళూరు గజ్జెకట్టి డప్పుకొట్టి
జణకుజణ కునుకుతుంటే
పాఠమై చదువుతున్నం అంతేనా !

నిన్నా మొన్న కొలువు దాక
మనం కూడా తిరిగినం
తిరగబడినం, ఇప్పుడేమైంది?

అలసిపోయామా ఆగిపోయామా?
నేటి తరానికి రేపటి తరాలకు మన
పూర్వీకుల త్యాగాల చరిత్రలు
ఎలా తెలుస్తాయి..ఏ తరానికైనా?

'ఆ' కలం ..
రెండు సంవత్సరాలా పదకొండు నెలల
పదునేనిమిది రోజులు
అర్ధరాత్రి ఆపరాతిరైనా
నిద్రపోక శ్రమిస్తేనేకదా
హాయిగా నిద్రపోతున్నాం!

ఎన్నో మాధ్యమాలున్నాయ్, అరచేతిలో
ప్రపంచమున్నా
గొంతు దాటని మాట
గడప దాటని పాదం
ఎవరిని కదిలిస్తుంది ?
సాకులు సొదెలు సోకులు
కట్టిపెట్టి ఎండలోకి నడిచొచ్చి
త్యాగాల బాటచూడు !

ఆతరం మరోతరం వారధులం
ఫలాలు తృప్తిగా తింటున్నాం
మన కుటుంబాలను ఎదిగించాం ..
కానీ బాబాసాబ్ చెప్పిన ఆమూడు
బోధించు సమీకరించుట ఇదేనా ?
"%్రూహ్ దీూజఖ యా ూూజ×జుఫ్% "
పోరాడే దారిలో మన అడుగుల
జాడేది? చరిత్ర హీనులౌతాం,
చరిత్ర మరచి నటిస్తే !

మనకోసం ఇక చాల్లే అనుకుందాం,
జనంకోసం మనం ..జనంతో మనం
ఒకే నీలి జెండాగా ..
నీలి విప్లవం కోసం...
నీలినీలి రాజ్యంకోసం..ఒక్కటౌదాం!

**దాసన్నగారి కృష్ణమూర్తి**
**మహాబోధి సాహిత్య వేదిక**
**అనంతపురం, ఏపీ**

# మే 14, 15 తేదీలలో జాతీయ డప్పు పోటీలు



వినుకొండ (ప్రజాపాలన ప్రతినిధి): మే నెల 14 15 తేదీలలో జాతీయ డప్పు పోటీలు జరగనున్నాయని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షులు ఆచార్య చిలుమూరు శ్రీనివాస రావు తెలిపారు. స్థానిక ఎన్జీవో హెూం నందు జరిగిన ఆత్మీయ సమావేశానికి దరువు వ్యవస్థాపకులు వై భాస్కర్ అధ్యక్షత వహించారు. డప్పు ఇప్పుడు మనం చూస్తున్న తబలా డోలక్ మృదంగం లాంటి వాయిద్యాలకు మాతృ కంగా ఉందని నిర్విద్దంగ చెప్పవచ్చు. ఈ ప్రపంచంలో వాయిద్య సహకారాలు లేకుండా ఒక్క డప్పు వాయిద్యం మాత్రవే పండితుని నుండి పామర్రుని వరకు ఉత్తేజము నింపి ఉర్రూతలూగించ గలదు, మూగ జీవి అయిన గుర్రాన్ని డప్పు తన దరువు తో తన్మయత్వంతొ చిందు వేయించ గలదు ఎంతటి ప్రాశస్త్యమున్న ఈ కళ నేడు అండలేని కళగా పరిగణించబడుతుంది. కాబట్టి డప్పు కళను ఆత్మగౌరవ ప్రీతిక గా రూపొందించవలసిన ఆవశ్యకత ఉందని వక్తలు తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక ,కేరళ, తెలంగాణ,తదితర రాష్ట్రాల నుండి ఎంపిక చేయబడిన టీములు పాల్గొంటాయని అన్నారు. విజేతలకు మొదటి బహుమతి ఒక లక్ష, రెండో బహుమతి 50 వేలు, మూడవ బహుమతి 30 వేలు, ఎంపిక చేయబడిన ప్రతి టీము కు 10 వేలు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అంతరించిపోతున్న డప్పు కళ ను ప్రోత్సహించేందుకు కళాపోషకులు ముందుకు రావాలని పలువురు వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్. పి. టి .సి కార్పొరేషన్ మెంబర్ జి స్వేనోమ్, వినుకొండ మున్సిపల్ వైస్ చైర్మన్ బేతం గాబ్రియల్, ముట్లూరి ఎలీషా బాబు, నాయ కురాలు నాగ వాణి, ప్రసాద్, ప్రసాద్, సి హెచ్ స్కైలాబ్, జి రాజు, కే వినోద్, కె పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## ఇండస్ట్రి కాలనీ రజా మస్జీద్ సమస్యలు.. రూరల్ కో ఆర్డినేటర్ చందన దృష్టికి



రాజమహేంద్రవరం రూరల్, ప్రజా పాలన ప్రతినిధి:రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం రూరల్ మండలం ధవలేశ్వరం గ్రామం స్థానిక ఇండస్ట్రీ కాలనీ నందు రజా మస్జీద్ మస్జిద్ సెక్రటరీ ఎం.డీ హమీద్ బాషా ఆధ్వర్యంలో ముస్లింలు యొక్క బరియల్ గ్రౌండ్ యందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ హాజరయ్యారు.ధవలేశ్వరం ఇండస్ట్రియల్ కాలనీ వద్ద గల కబ్రిస్తాన్ లో రజా మస్జిద్ పెద్దలు వారి కోరిక మేరకు బోర్ ఏర్పాటు కు ముందుకు వచ్చిన ఎండీ అమీర్ పాషా, షేక్ నిజామ్, ఎండీ షబ్బీర్, ఎండీ నజీరుద్దీన్, షేక్ అక్బర్, ఎండీ అక్రమ్, ఎండీ రమీజ, ఎండీ అబ్దుల్ రహీమ్ మరియు వారి మిత్ర బృందాన్ని రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అభినందించారు. ధవలేశ్వరం గ్రామంలో కబ్రిస్తాన్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బోరు పనులను రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ప్రారంభించారు. రజా మస్జిద్ సభ్యులు వారి యొక్క సమస్యలను రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ నాగేశ్వర్ కి వినతిపత్రం రూపంలో అందించారు,చందన నాగేశ్వర్ స్పందిస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు చాంద్ భాషా, హబీబుల్లా ఖాన్, ఎండి షరీఫ్ మరియు మస్తాన్ బ్యాగ్, మొహమ్మద్ జీలాని, సర్కార్, షట్టర్ బాషా,ఇబ్రహీం, తలారి వరప్రసాద్, పెన్నడ జయ, రెగుల్ల రఘు, గోలి దేవ, బాలరాజు,పరేష్ నాథ్, డా"సత్యగిరి,మెండ రాజేష్, బుజ్జి, షైక్‌మీరవాలి,బర్రికామేశ్వర పాల్గొన్నారు.

## నాటు సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు..

ఆత్రేయపురం ( ప్రజాపాలన ప్రతినిధి ) : అంకంపాలెం గ్రామానికి చెందిన ఆనే పద్మ (45 ) భర్త సూర్యారావు 10 లీటర్ల నాటుసారాయి తరలిస్తున్నట్లు గా వచ్చిన సమాచారం మేరకు ఆత్రేయపురం ఎస్. ఐ. అమెను అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి కొత్తపేట కోర్టు లో హజరుపర్చగా 15 రోజులు రిమాండ్ విధించి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించినట్లు ఎస్. ఐ. సుధాకర్ తెలిపారు.

## చింతలూరు నూకాలమ్మ బుట్ట గరగ కు అంకురార్పణం



ఆలమూరు ( ప్రజాపాలన ప్రతినిధి ) : ఉభయ రాష్ట్రాల్లో పేరుగాంచిన తూర్పుగోదావరి జిల్లా ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారి సందడి ప్రారంభమైంది ఈనెల 31వ తేదీన జాతర వచ్చేనెల ఏప్రిల్ 1 వ తేదీ తీర్థ మహెూత్సవం, 2 వ తేదీ ఉగాది పురస్కరించుకుని జరగబోయే జాతర తీర్థ మహెూత్సవాలు లో భాగంగా ఈరోజు అమ్మవారి తాటాకు బుట్ట తో వేప ఆకులు పువ్వులు పసుపు కుంకుమ బియ్యంతో ప్రత్యేకంగా అలంకరించిన తాటాకు బుట్ట తో అమ్మవారు మహెూత్సవాలు ప్రారంభమయ్యాయి అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ జి వి బి రామలింగం తెలిపారు.తాటాకు బుట్ట గరగ తో చింతలూరు గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించి అనంతరం మండలములోని 18 గ్రామాలతోపాటు కపిలేశ్వర మండలం అంగర గ్రామం రోజుకు ఒక ఊరు చెప్పిన పదిహేను రోజులపాటు గ్రామోత్సవం నిర్వహిస్తారు ఈనెల 17వ తేదీ రాత్రి మోదుగ పువ్వులతో అలంకరించిన ప్రత్యేక పూల గరగ తో 15 రోజుల పాటు రోజు విడిచి రోజు మోదుగ పువ్వులు అలంకరించి ఆలయ వద్ద సంబరాలు జరిపిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఏజి బి రామలింగం భాస్కర్ ఆలయ గుమస్తా భాస్కర్ రావు వైఎస్ఆర్ పార్టీ నాయకులు నామాల శ్రీనివాస్, అత్తిలి ప్రసాద్ బుల్లి నూక పెయ్యి సూరిబాబు ఆలయ అర్చకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ సీపీ నాయకుడు ను పరామర్శించిన ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు మార్చ్04( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు మండల పరిధి ఆరమండ గ్రామ వై ఎస్ ఆర్ సి పి నాయకుడు సిద్ధం శెట్టి వెంకటప్పయ్య అనారోగ్య కారణం గా గుంటూరు రమేష్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య హుటాహుటిన రమేష్ హాస్పిటల్ లో వెంకటప్పయ్య కలిసి పరామర్శించడం జరిగింది. పరామర్శించిన వారిలో పొన్నూరు రూరల్ గ్రామ సర్పంచులు చుండూరి వీరయ్య, ముద్రబోయిన తిరుపతయ్య, ఇక్కుర్తి మల్లికార్జున రావు లు పొన్నూరు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు అంబటి రాఘవయ్య ల తో పాటు జడవల్లి గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు పిల్లి మాణిక్యరావు తదితరులు ఉన్నారు.

## సమగ్రంగా చర్చించి సమస్యలను పరిష్కరించండి

**శాసనసభ్యులు అంబటి రాంబాబు**




సత్తెనపల్లి: ప్రజాపాలన : గ్రామాల్లోని సమస్యలపై సమగ్రంగా చర్చించి వాటి పరిష్కారానికి సభ్యులు, అధికారులు కృషి చేయాలని, సభ్యుల అనుమానాల నివృత్తికి, అభివృద్ధి పథకాలపై అవగాహనకు సర్వసభ్య సమావేశం వేదిక కావాలని శాసనసభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సాధారణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షులు యెలవర్తిపాటి జైబున్ బి అధ్యక్ష వహించారు.అంబటి మాట్లాడుతూ క్షేత్ర స్థాయి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు సమిష్టిగా కృష్టి చేసి అన్ని గ్రామాల్లో ఉన్న (ఎస్ డబ్ల్యూ పిసి) ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పై సమావేశంలో చర్చించుకొని వాటిని పారదర్శకంగా అమలు జరిగేలా చూడాలన్నారు. ఈ ప్రభుత్వం విద్యా, వైద్య రంగాల్లో సమూల మార్పులకు, సంస్కరణలకు కృషి చేస్తుందన్నారు. ప్రైవేటు వైద్యశాలలో పోటీ పడే లాగా ప్రభుత్వ వైద్యశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే నాడు- నేడు పథకంలో పాఠశాల రూపురేఖలను ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి మార్చివేశారని కొనియాడారు. మండలానికి రూ. 14 కోట్ల నిధులు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి మంజూరయ్యాయని వివరించారు. అధికారులు, సభ్యులు బాధ్యతగా సమావేశాలకు హాజరై, ప్రతి నెల మండల పరిషత్ సమావేశ నిర్వహించుకోవాలని సూచించారు.సమావేశంలో ఏఎంసీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు, జెడ్పిటిసి సభ్యురాలు సంకటి నాగేశ్వరమ్మ, జిల్లా రైతు సలహా సంఘం సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, ఎంపిడిఓ జీవి సత్యనారాయణ, తహసీల్దార్ కె.నగేష్, పంచాయితీ, ఆర్డబ్ల్యూఎస్ డీఈలు, విద్యా, వైద్య ఇతర అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛ సత్తెనపల్లి కి దాతల సహకారం మరువలేనిది

**నిమ్మకాయల నులి ప్రత్యేకంగా అభినందించిన అంబటి**

**14 వ వార్డ్ లో డస్ట్ బిన్ ల పంపిణీ కార్యక్రమం**



సత్తెనపల్లి: ప్రజాపాలన :చిత్తశుద్ధితో చేసే అభివృద్ధి పనులకు దాతల నుండి సహకారం తప్పకుండా లభిస్తుందని, వారి సేవలను సద్వినియోగం చేసుకొని స్వచ్ఛ సత్తెనపల్లి నిర్మించుకుందాంమని శాసనసభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 14వ వార్డు లో చెత్త బుట్టలు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ వార్డులో డస్ట్ బిన్ లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ సహకారంతో అందించారు. ఈ సందర్భంగా నారాయణను అంబటి ప్రత్యేకంగా అభినందించారు. కౌన్సిలర్గడ్డం శ్రీలత ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో అంబటి మాట్లాడుతూతడి చెత్త,పొడి చెత్త ను ప్రతి ఒక్క గృహిణి తమ బాధ్యతగా వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి ఇచ్చేలా సహకరించాలని సూచించారు. స్వచ్ఛ సత్తెనపల్లికిలి సహకరించి వార్డులో స్వయంగా డస్ట్ బిన్ లు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన లినిమ్మకాయల రాజ నారాయణనులి పురపాలక సంఘం తరుపున లిమునిసిపల్ కమిషనర్ కొలిమి షమ్మిలి అభినందనలు తెలిపి అంబటి ఆధ్వర్యంలో నిమ్మకాయ రాజనారాయణ ను ఘనంగా సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నరసరావుపేట పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు డా..గీతా హాసంతి,మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వార్డు నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారథీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉక్రెయిన్ నుండి క్షేమంగా చేరుకున్న విద్యార్థిని



ఉండి, మార్చి 4 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉక్రెయిన్ నుండి భారత్ కు సురక్షితంగా తీసుకు వచ్చినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చిలుకూరు గ్రామానికి చెందిన వైద్య విద్యార్థిని ఇజ్జిని జోత్స్న వంశీప్రియ అన్నారు. ఉక్రెయిన్ నుండి శుక్రవారం సొంత ఊరు ఉండి మండలం చిలుకూరు గ్రామానికి చేరుకున్న జోత్స్న వంశీ ప్రియకు గ్రామ సర్పంచ్ ముదునూరి వెంకటసోమరాజు, మండల తహసిల్దార్ ఆకుల కృష్ణజ్యోతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జోత్స్న వంశీ ప్రియ మాట్లాడుతూ ఉక్రెయిన్-రష్యా యుద్ధ వాతావరణంలో భారత్ తటస్థ వైఖరి అవలంబించడం వలన ఉక్రెయిన్ ఆర్మీ భారత విద్యార్థులను చాలా ఇబ్బందులకు గురిచేసి, కొట్టిందన్నారు. భారత ఎంబసీ ఉక్రెయిన్ బోర్డర్ నుండి సకల సదుపాయాలు కల్పించి ఇంటికి చేర్చిందని తను ఎంబిబిఎస్ పూర్తి చేయడానికి తగిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. తను ఇంటికి చేరడానికి కృషిచేసిన గ్రామ సర్పంచ్ ముదునూరి వెంకటసోమరాజు, గ్రామ పెద్దలు, మండల తహసిల్దార్, పత్రికా విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుమార్తె ఉక్రెయిన్ దేశం నుండి క్షేమంగా రావడంపట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తంచేశారు. తమ కుమార్తె క్షేమంగా రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఉండి ఆర్ఐ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అద్లేటిక్స్ లో గీతమ్స్ విద్యార్థి ప్రతిభ



వినుకొండ (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక గీతమ్స్ పాఠశాలకు చెందిన విద్యార్థి పి చాంద్ వలి గుంటూరు పట్టణంలో మార్చి 3న జరిగిన 100 మీటర్ల , 600 మీటర్ల పరుగు పందెంలో అద్లేటిక్స్ పరుగుపందెంలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచాడని కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి తెలియజేశారు.అద్లేటిక్స్ లో ప్రతిభ చాటిన పి చాంద్ వలి ని పాఠశాలలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం కృష్ణ వేణి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నరసరావుపేట పల్నాడు జిల్లా కు గుర్రం జాషువా జిల్లాగా పేరు పెట్టాలి..

**ఎంఆర్పిఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు మీరయ్య మాదిగ....**



నరసరావుపేట .ప్రజాపాలన :నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని గుంటూరు జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఏవో రామచంద్రారెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మీరయ్య మాదిగ మాట్లాడుతూ నరసరావుపేట జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. నర్సరావుపేట జిల్లాకు పల్నాడు జిల్లాగా పేరు పెట్టడం బాధాకరమని నర్సరావుపేట జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని అన్నారు. జిల్లాల పేర్లు మాజీ మంత్రుల పేర్లు, దేవుళ్ళ పేర్లు పెట్టడం బాధాకరమని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పల్నాడు జిల్లాకు దళిత కవి గుర్రం జాషువా పేరు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట టౌన్ అధ్యక్షులు నందిగం ప్రసంగి మాదిగ, బండారు బెంజిమెన్, రొంపిచర్ల మండలం నాయకులు రావూరి పేతురు, రావూరి మరి దాసు , కే .కోటి ,థామస్ బాబు ,చేకూరి నాగబాబు, షేక్ బాషా, సయ్యద్ కరిముల్లా, జె. రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాభివృద్ధికి తోడ్పడండి: శాసనసభ్యులు అంబటి



సతైనపలి ప్రజాపాలన :ధూళిపాళ్ల ఆంధ్ర బ్యాంకు రైతు సహకార సంఘం చైర్మన్ గా శివనారాయణ బాధ్యతల స్వీకరణ రైతులకు సకాలంలో రుణాలు అందించి ,వ్యవసాయాభివృద్ధికి సహకరించాలని శాసన సభ్యుడు అంబటి రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ధూళిపాళ్ల గ్రామంలో ఆంధ్ర బ్యాంక్ రైతు సహకార సంఘం చైర్మన్ గా నల్లబోతు శివన్నారాయణ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంబటి మాట్లాడుతూసహకార సంఘాలు కీలకంగా పని చేసి పల్లెల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలన్నారు. చైర్మన్ శివ నారాయణ మాట్లాడుతూ ఈ ఎంపిక కు సహకరించిన శాసనసభ్యులు అంబటి రాంబాబుకు , ఇతర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, ఏఎంసీ చైర్మన్ రాయపాటి పురుషోత్తం రావు, జిల్లా రైతు సలహా సంఘం సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ వైస్ షేక్ నాగూర్ మీరాన్,నాయకులు మర్రి సుబ్బారెడ్డి ,ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## మక్కపాటి హయ్యర్ బాబు దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న నివాళులర్పించిన కోడెల శివరాం



సతైనపల్లి ప్రజాపాలన :సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మక్కపాటి రామచంద్ర రావు గారి సోదరుడు తెలుగుదేశం పార్టీ నాయకులు మక్కపాటి హయ్యర్ బాబు గారు అనారోగ్య కారణంగా మరణించారు.ఈ రోజు వారి దశ దిన కార్యక్రమం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేత డాక్టర్ కోడెల శివరాం గారు రెంటపాల్ల గ్రామానికి వెళ్లి హయ్యర్ బాబు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కోడెల శివరాం గారితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని సంతాపం తెలిపారు.

## గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకంమెనూ లో మార్పులు



వినుకొండ (ప్రజాపాలన ప్రతినిధి) :ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకం నందు మెనూ లో మార్పులు చేయడం జరిగింది.నూతన మెనూ ప్రకారం శుక్రవారం పొంగల్ , సాంబార్ , ఉడికించిన కోడిగుడ్డు మరియు చిక్కి ను జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో మండల విద్యాశాఖాధికారి సయ్యద్ జఫ్రూల్లా ప్రధానోపాధ్యాయుని శ్రీమతి కె నాగలక్ష్మి మరియు మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి సయ్యద్ జఫ్రూల్లా మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మెనూ నందు పొంగల్ ను అందించాలని ఆదేశించారు.ఈరోజు నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలలో కొత్త మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందజేస్తామని తెలియజేశారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర 17 వ మహాసభలను జయప్రదం చేయండి



వినుకొండ (ప్రజాపాలన ప్రతినిధి): గుంటూరు నగరంలో ఈ నెల 6, 7, 8, 9 తేదీలలో జరగనున్న ఏ ఐ టి యు సి రాష్ట్ర 17వ మహాసభలను విజయవంతం చేయవలసిందిగా ఏ ఐ టి యు సి వినుకొండ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు మారుతి వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి భూదాల శ్రీనివాసరావులు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు .మహాసభల విజయాన్ని కాంక్షిస్తూ జిల్లా అంతట ప్రచారం చేస్తూ ప్రచార జాతాకు నాయకత్వం వహిస్తున్న ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ ప్రజానాట్యమండలి గీతాలతో ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల ఆవశ్యకతను ప్రాధాన్యతను తన పాటల రూపంలో వివరిస్తూ వినుకొండ పట్టణానికి విచ్చేసిన సందర్భంగా పట్టణంలో అనేక ప్రాంతాలలో ఏఐటియుసి మహాసభల ప్రాముఖ్య తను గురించి వివరించడం జరిగిం ది. మహాసభల ప్రారంభం రోజైన 6 వ తేదీన రాష్ట్ర నలుమూలల నుండి మహాసభలకు విచ్చేయుచు న్న కార్మిక ఉద్యోగ కష్టజీవుల తో బ్రహ్మానంద రెడ్డి స్టేడియం నుండి శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వరకు కార్మిక మహా ప్రదర్శన జరుగుతుందని అనంతరం విజ్ఞాన మందిరం ఓపెన్ ఆవరణలో గొప్ప బహిరంగ సభ జరుగుతుందని 7, 8 తేదీలలో వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మికుల ఉద్యోగుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ పోరాట రూపాలను రూపొందించడం జరుగుతుందని రాష్ట్ర నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని బహిరంగ సభలో ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అమర్జిత్ కౌర్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జి. ఓబులేసు, రాష్ట్ర అధ్యక్షులు రవీంద్ర నాథ్, కార్యనిర్వాహక అధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వ రరావు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు కావున వినుకొండ నియోజకవర్గ కార్మిక ఉద్యోగ కష్టజీవులు ఈ ర్యాలీ బహి రంగ సభలలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. పట్టణంలో ప్రచార జాతా కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూదాల శ్రీనివాసరావు, రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వులవల పూడి రాము, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, సైదా వలి, సి హెచ్. వున్నయ్య, బి. నాగేశ్వరరావు, వి. కృష్ణారెడ్డి, కొప్పరపు మల్లికార్జున, అంకులు తదితరులు పాల్గొన్నారు.

## వెజిటేబుల్ అండ్ ఫ్రూట్ మార్కెట్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



గార్లపాడు మార్చి 4 ప్రజా పాలన ప్రతినిధి: గ్రామంలో ఎన్ ఆర్ ఆర్ యు ఎం నిధులు రూ.20.00 లక్షల అం చనా విలువ తో నూతనంగా నిర్మించిన వెజిటేబుల్ అండ్ ఫ్రూట్ మార్కెట్ భవనాన్ని శాసనసభ్యులు డాక్ట ర్ మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ,సర్పంచ్ కస్తాల పున్నమ్మ ,యార్డ్ చైర్మన్ వెలగపూడి వెంకటేశ్వర రావు, జడ్పిటిసి ముక్కపాటి నరసింహారావు, నాయ కులు యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్ , సొసైటీ చై ర్మన్ దశరథయ్య మరియు పలువురు పార్టీ నాయకు లు పాల్గొన్నారు.

## టిడిపి నియోజకవర్గ అధ్యక్షుడిగా నల్లం మల్లిక్



నరసాపురం, మార్చి 4 (ప్రజాపాలన ప్రతినిధి) : మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నరసాపురం నియోజకవర్గ ఐ టిడిపి కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెం నాయుడు సమక్షంలో రాష్ట్ర ఐ టిడిపి అధ్యక్షుడు చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో నరసాపురం నియోజక వర్గ ఐ టిడిపి అధ్యక్షుడుగా నల్లం మల్లిక్, పట్టణ అధ్యక్షుడుగా నడిపూడి శ్రీను, మోసుగంటి శేఖర్ బాబు నరసాపురం మండల అధ్యక్షుడుగా మోసుగంటి శేఖర్ బాబు, మొగల్తూరు మండల అధ్యక్షుడుగా మొల్లేటి విశ్వనాథం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన ఐ టిడిపి సభ్యులుగా తమకు అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెం నాయుడు, ఐ టిడిపి జాతీయ కన్వీనర్ నారా లోకేష్, రాష్ట్ర ఐ టిడిపి అధ్యక్షులు చింతకాయల విజయ్, మాజీ ఎమ్మెల్యే బందారు మాధవనాయుడు మరియు పార్టీ ముఖ్య నేతలకు వారు తమ కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుల కష్టం ఫలించింది.. కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



చీరాల : న్యాయస్థానం టు దేవస్థానం పేరిట, రాజధానిరైతులు పడిన కష్టానికి, దేవుడే కరుణించాడని, అమరావతి రాజధాని రైతులకు అనుకూ లంగా హైకోర్టు తీర్పు ఇవ్వడం దానికి నిదర్శనమని, బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతా రామకృషారా వు (రాము),బాపట్ల పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షులు కౌతవరపు జనార్దన్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు గుత్తి వీరప్రసాద్‌లు హర్షం వ్య క్తంచేశారు. తొలుత తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. వేర్వేరుగా పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యాన్ని గౌరవించి, హైకోర్టు తీర్పుకను గుణంగా ముఖ్యమంత్రి జగన్ వ్యవహరిస్తే బాగుంటుందని హితవు పలికారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్ కు అటువంటి మంచిబుద్ధి ప్రసాదిం చాలని, దేవుడిని వేడుకున్నారు. చీరాల నియోజకవర్గ వ్యాప్తంగా, ఆయా దేవాలయాలలో జరిగిన పూజా కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు, కుటుంబసభ్యులు వారి బంధువులు కూడా పూజలలో పాల్గొని హర్షం వ్యక్తం చేయడం విశేషం.

## వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను దంపతులు



జగ్గయ్యపేట మార్చి 14 ప్రజా పాలన ప్రతినిధి: మండ ల పరిధిలో తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న స్వ యంభూ వల్మీకోద్భవ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థా నంలో గిరి ప్రదర్శన రోడ్డు పునరుద్ధరణ ప్రారంభం మ రియు రాతి నామ చక్రాల ప్రారంభం మరియు నిత్య కల్యాణ మహోత్సవకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట శాసనసభ సభ్యులు సామి నేని ఉదయభాను వారి సతీమణి విమలాభానుపా ల్గొన్నారు. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ చాలా సంవత్సరాల క్రితం నుంచి వాడుకలో లేని గిరి ప్రదక్ష ణ మార్గాన్ని తిరిగి ఉపయోగంలోకి తీసుకురావడం జరిగిందని అలాగే కొండపై విజయవాడకు చెందిన స త్యనారాయణ సహకారంతో అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దిన స్వామి వారి శంకు చక్ర నామాలు ఏర్పా టు చేయడం సంతోషదాయకం తెలియజేసా రు. దే వస్థానానికి వచ్చే భక్తులకు కొరకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని దేవస్థాన అభివృద్ధికి పాటుప డా లని దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులను కోరా రు. తనంతరం ఆలయంలో జరుగుతున్న నిత్య కల్యా ణ మహోత్సవంలో ఉదయభాను దంపతులు పాల్గొ న్నారుఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చెర్మెన్ తన్నీ రు నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చెర్మెన్ ముత్యాల వెంకట చలం, ఆలయ చెర్మెన్ రాధ సుబ్రహ్మణ్యేశ్వర రావు, మరియు ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ ఈఓ వరప్రసాద్, తిరుమలగిరి వైసీపీ నాయకులు జ గు జనార్దన్, పాటి రామారావు, మెట్టు ఏడుకొండలు, పోతురాజు వసంతరావు, కరిసే ఇజ్రాయెల్ ,చిల్లకల్లు మాజీ సర్పంచ్ ముత్తినేని విజయ శేఖర్, కటికల ఇజ్రాయెల్, ముఖ్య నాయకులు ఆలయ సిబ్బంది, అర్చకు లు, తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత



పెనుగంచిప్రోలు మార్చి4 ప్రజాపాలనప్రతినిధి: పెనుగంచిప్రోలు కె.వి.ఆర్ జడ్పీ స్కూల్ "విద్యార్థులకు స్ట డీ మెటీరియల్ను పెనుగంచిప్రోలు జడ్పీటీసీ ఊట్ల నా గమణి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ను సద్విని యోగం చేసుకుని విద్యార్థులు మంచి మార్కులు సా ధించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డి నాడు - నేడు పథకం కింద గవర్నమెంట్ స్కూళ్లను కార్పొరేట్ స్కూళ్లకంటే ధీటుగా తీర్చి దిద్దా రని పేర్కొన్నారు. జగనన్న గోరుముద్ద పథకం కింద పి ల్లలకు పోషకాహారం అంద చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వి ద్యార్థులకు సూచించారు. నేడు ఇప్పుడు ఉన్న స్థానా ల్లో ఉన్న వారంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నారని గుర్తు చేశారు. విద్యార్థులను ఉత్త మ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యా యుల పాత్ర కీలకమన్నారు. అందరూ సమన్వయం తో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు తాసిల్దార్ నాగభూషణం , మరియు రెవిన్యూ అధికారులు, స్కూ ల్ చైర్మన్ బత్తుల వెంకటనరుసు , హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు తీర్పు మహిళా రైతుల విజయం: ఏలూరి



ఒంగోలు : రాజధాని అమరావతి మహిళా రైతులు, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కలిశారు. మూడు రాజధానులు, సీఆర్డీఏ రద్దు పిటిషన్లపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో, మహిళా రైతులు ఏలూరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఏలూరి మాట్లాడుతూ, అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయాలని హైకోర్టు తీర్పు మహి ళా రైతుల విజయమన్నారు. వైసీపీ సర్కారు విద్వేషపూరిత ఆలోచనలతో తలపెట్టిన మూడు ముక్కలాటకు హైకోర్టు తీర్పు చెంపపెట్టని పేర్కొన్నారు. ప్రజా రాజధాని అమరావతి కోసం భూములు త్యాగం చేసిన మహిళల పోరాటం మరువలేనిదన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ ముద్దు..రాజధాని వికేంద్రీకరణ వద్దు..అనే నినాదంతో అమరావతి ప్రాంత ప్రజలు,రైతులు సాగించిన నిస్వార్థ మహా ఉద్యమ ఫలితం ఈ తీర్పు అన్నారు. దీక్షలు, పాదయాత్రల సందర్భంగా ప్రభుత్వం పోలీసులతో వ్యవహరించిన తీరును వారు గుర్తు చేసుకుని ఆవేదన చెందారు. అరెస్టులు, నిర్బంధాలు, దాడులకు ఎదురు నిలిచి శాంతియుత ఉద్యమంతో విజయం సాధించిన రైతులను ఆయన అభినందించారు. న్యాయ స్థానం టూ దేవస్థానం పాదయాత్ర సందర్భగా ప్రకాశం జిల్లాలో కొనసాగిన యాత్రలో ఎమ్మెల్యే ఏలూరి రాజధాని రైతులను కంటి రెప్ప వేయకుండా, అనునిత్యం వారికి అండగా నిలిచిన తీరును గుర్తు చేసుకున్నారు. ఈ ఆనంద సమయంలో ఎమ్మెల్యే ఏలూరికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జై అమరావతి... జై జై అమరావతి ఏకైక రాజధాని అమరావతి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత విద్యార్థుల లక్ష్యం: చైర్మన్ ,పెంటి శ్రీనివాసరావు



జగ్గయ్యపేట మార్చ్ 4 ప్రజా పాలన ప్రతినిధి: ఏప్రిల్లో జరిగే పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులందరూ మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుగా " ప్రేరణ పేరిట స్టడీమెటీరియల్, ను బాలుర హైస్కూల్ప్రాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీనివాస రావు విద్యార్థులకు అందజేశారుఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విజయవాడ కలెక్టర్ జి, సూర్య సాయి చందు ,నే తృత్వం తో ఈ పుస్తకాలు ఎంతోమంది నిష్ణాతులైన అనుభవమైన ఉపాధ్యాయుల ద్వారా స్టడీ మెటీరి యల్ తయారు చేయించారు .విద్యార్థులకు సులభం గా అర్థమయ్యే రీతిలో నూతన్ మోడల్ పేపర్ ప్రకా రం తయారుచేసిన ప్రశ్నావళి, ఈ మెటీరియల్ పొం దుపరచడం జరిగింది ఈ స్టడీ మెటీరియల్ వల్ల వి ద్యార్థుల్లో 100% పదో తరగతి పరీక్షల్లో మన స్కూ ల్ నుంచి జిల్లా స్థాయిలోనే ప్రథమంగా నిలిచే విధం గా ,ఉదయం, సాయంత్రం ,ప్రత్యేక తరగతులు, నిర్వ హిస్తూ సబ్జెక్టులు ,అంశాలవారీగా, విద్యార్థుల అభ్యా సం సామర్థ్యాన్ని విశ్లేషిస్తూ ,నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు . ఈ కార్యక్రమంలోజగ్గయ్యపేట తాసిల్దార్ ,పి వైకుంత రావు ,స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, మాధవి లత, ఉపాధ్యాయులు శ్రీహరి పిడి నాగేశ్వరరావుకృష్ణయ్య నాగేశ్వరరావు ,శంకర్ , స్కూల్ సి ఆర్ పి, ఉపా ధ్యా యులు విద్యార్థులు,పాల్గొన్నారు.

## చంద్రబాబు, లోకేష్ లని కలిసిన ప్రకాశంజిల్లా తెలుగుదేశం పార్టీ నేతలు



ఒంగోలు : మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ నేతలు బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, కొండేపి శాసనసభ్యులు స్వామి, మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, అశోక్ రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, బి.ఎన్.విజయ్‌కుమార్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. యువనేత నారా లోకేష్ తో : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం మంగళగిరిలో యువనేత, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని, ప్రకాశం జిల్లా టీడీపీ ఎమ్మెల్యే లు ఏలూరి, గొట్టిపాటి, డోలా, మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల, ఉగ్ర, ముత్తముల, బిఎన్, నాయకులు దామచర్ల సత్య, రేపల్లె ఎమ్మెల్యేలు అనగాని, గద్దె, మాజీ ఎమ్మెల్యే అరిమిల్లి, వంగలపూడి. మర్యాదపూర్వకంగా కలిశారు.

## గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు రూరల్ మార్చ్ 4 ప్రజా పాలన ప్రతినిధి చందర్లపాడు గ్రామంలో నూతన సచివాలయ భవనా న్ని స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు లాంఛనంగా ప్రారంభించారు దీనితో పాటుగా మండ లం లోని కానరబాద గ్రామంలో %వీ+చీ=జు+టా% ఎమ్ జి .ఎన్ ఆర్ ఈ జి ఎస్ మరియు మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ నిధులు రూ.17.50 లక్షల అంచనా విలు వ తో నూతనంగా నిర్మించిన భారత నిర్మాణ సేవా కేం ద్రం(వెల్నెస్ సెంటర్) ను రూ.40.00 లక్షల అంచ నా విలువ తో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని శాసనసభ్యులు శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మె రుగైన పాలన అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షే మ పథకాలను ప్రజల ఇళ్ల ముంగిటే అందించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామ వా లంటీర్ ,గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలను రూ పొందించారని తెలిపారు , ప్రజల కష్టాలు తెలిసిన నా యకుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టే ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తున్నారని చెప్పారు , అధికారంలోకి వచ్చి న అనతికాలంలోనే 85 శాతం మేర హామీలను అమ లు చేసి మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నా రని తెలిపారు , గ్రామ సచివాలయాల ద్వారా దాదా పు 500కు పైగా సేవలను అందించడం జరుగుతుం దని , ముఖ్యంగా 72 గంటల్లో సమస్య పరిష్కరిం చేం దుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం తీసు కుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ న రాల అమిరిరెడ్డి , యార్డ్ చైర్మన్ వెలగపూడి వెంక టేశ్వరరావు, జడ్పిటిసి మొక్కపాటి నరసింహారావు, నా యకులు యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్ , సొసైటీ చైర్మన్ దశరథయ్య మరియు పలువురు పార్టీ నాయ కులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి మహా సభలను జయప్రదం చేయండి



పొన్నూరు మార్చ్04( ప్రజా పాలన ప్రతినిధి) :ఈ నెల 6, 7, 8 తేదీలలో గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరుగు ఏ ఐ టి యు సి 17వ మహాసభలు జయప్రదం చేయాలని పొన్నూరు పట్టణ ఆటో కార్మిక సంఘ అధ్యక్షుడు మిక్కిలి బాబు రావు పిలుపునిచ్చారు. గురువారం పట్టణ కార్యాలయంలో ఆయన గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ ల పై పన్నులు తగ్గించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల జీవన విధానం పై ప్రత్యేక జీవో తీసుకొచ్చి వారిని ఆదుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 17వ మహాసభలకు ఆటో కార్మికులు అందరూ హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## మీట్ అండ్ గ్రీట్ విత్ ఐటిడిపీ కార్యక్రమానికి,మండలాల ఐటిడిపీ కోఆర్డినేటర్ లు



పర్చూరు : తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయం మంగళగిరిలో, శుక్రవారం జరగనున్న మీట్ అండ్ గ్రీట్ విత్ ఐ టి డి పీ కార్యక్రమానికి, పర్చూరు నియోజకవర్గం పరిధిలోని, ఆరు మండలాల ఐటిడిపీ కోఆర్డినేటర్ లు తరలివెళ్లారు. తొలుత పర్చూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు చేరుకుని, పర్చూరు బొమ్మల సెంటర్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గుంటూరు కు బయలుదేరి వెళ్లారు.

## వాడరేవు పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి



చీరాల : జగనన్న గోరుముద్దలో ప్రతి శుక్రవారం నూతన మెనూ హాట్ పొంగలి, సాంబారు , ఉడికించిన కోడి గుడ్డు, చిక్కీ పరిశీలనార్థం వాడరేవు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లను జిల్లా విద్యాశాఖాధికారి బి. విజయభాస్కర్ సందర్శించి, విద్యార్థులకు వడ్డించి, రుచిచూసి సంతృప్తి ని వ్యక్తం చేశారు. ఎన్.ఈ.పి. ఆధారంగా 3 నుంచి 10 తరగతులు అమలు జరుగుతున్న విధానం, 10వ తరగతి విద్యార్థుల అభ్యాసన స్థాయిలు పరిశీలించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులకు కొన్ని విలువైన సూచనలు చేశారు. మనబడి నాడు-నేడు రెండవ దశలో మంజూరు అయిన అదనపు తరగతి గదులు నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వ చర్యలు తప్పవు: ఇన్స్పెక్టర్ సిద్దిక్

జగ్గయ్యపేట మార్చి 4 ప్రజాపాలన ప్రతినిధి:దేశ, రా ష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు, రోడ్డు భ ద్రత, సురక్షిత ప్రయాణానికి ప్రభుత్వాలు గతం నుండి అమలౌతున్న మోటర్ వెహికల్ యాక్ట్ ని ప్రస్తుతం 20 21 నవంబర్ నుండి మార్పుతో ప్రభుత్వం యాక్ట్ ని మరింత కఠినతరం చేయడం జరిగిందని జగ్గయ్యపే ట మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిద్దిక్ ఒక్క ప్రకటనలో తెలియజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అధిక లోడ్డు క్రింద గతంలో టన్నుకి రూ.1000 లుండగా అది ప్రస్తుతం రూ.2000 లుగా మారటమే కాకుండా ఓవర్ లోడ్ రన్నింగ్ క్రింద రూ.20,000 లు ఫెనాల్టీను వేయడం జరుగుతుందని,లైసెన్స్ గాని,ఫిట్ నెస్ గాని లేకపోతే రూ.5000 లు చొప్పున,ఇ న్సూరె న్స్ గాని, పొల్యూషన్ గాని లేకపోతే రూ.2000 చొ ప్పున ఫెనాల్టీ వేయడం జరుగుతుందని ఆయన తె లియజేశారు,పర్మిట్ వైలేషన్ క్రింద రూ.10,000 లు గాను, హెల్మెట్ ధరించకపోతే రూ.1,000 లు గాను, సెల్ ఫోన్ మాట్లాడితూ డ్రైవ్ చేస్తే రూ.1500 లు గా ను జరిమానాలు విధించడం జరుగు తుందని,వీటితో పాటు డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడితే కేసు నమోదు చేసి కోర్టుకి అప్పంగించడం జరుగుతుందని ఆయన అన్నారు, ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా వాహనదారులకు పలుమార్లు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించడం



లో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రాంతంలో ముమ్మరంగా ప్రచారం చేయడంజరిగిందని, ఆటో,ట్యాక్సి వాహనాల డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వంసంవత్సరా నికి రూ.10,000 నగదు ప్రోత్సాహకాలను కూడా అం దించిందని యంఐవి సిద్దిక్ తెలియజేశా రు,అయి నప్పటికి వాహనదారులలో రోడ్డు భద్రత పట్ల మరియు వాహనాల నిభందనలు పాటించకపోవడంతో ప్రమా దాలు జరుగుతున్నాయని ఆయనఅన్నారు.వా హ నదారుల లో రోడ్డు భద్రత మరియు వాహనాల సరైన నిభందనలు పాటించేలా చర్యలలో భాగంగా మరి యు ప్రమాదాలు నివారించి సురక్షిత ప్రయాణం కో సం ప్రభుత్వం అమలు చేస్తున్న జరిమానాలను వా హనదారులు పై రాష్ట్ర వ్యాప్తంగా మరింత కఠినతరం చేయడం జరిగిందని ఆయన అన్నారు,దీనిలో భాగం గా 2022 ఫిబ్రవరి నెల నుండి 3 మార్చి 2022 వరకు కృష్ణా జిల్లా వ్యాప్తంగా వాహనదారులపై సుమారు 6659 కేసులను వ్రాయడం, తద్వారా సుమారు రూ 1 కోటి రూపాయల మేర జరిమానాల రూపానా ప్రభు త్వ ఆదాయం వచ్చిందని ఆయన తెలియజేశారు,దీనిలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రాంతం లో ఇతర రాష్ట్రాల నుండి పర్మిట్ లేకపోవడం, ఓవర్ లో డ్డు, గూడ్స్ వేహికిల్ లో ప్యాసింజర్స్ పి తర లించడం, లైసెన్స్ లేని వాహనాలను పట్టుకోవడం జరిగిందని, ఇప్పటికే సుమారు 342 వాహనదారుల పై కేసులు నమోదు చేయడం జరిగి ందని, తద్వారా సుమారు రూ.22, 22,000 జరిమానాలను విధిచడం జరిగింద ని ఆయన అన్నారు,ఇప్ప టికైన రోడ్డు భద్రతా, సురక్షి త ప్రయాణం కోసం రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను వా హనదారులు తూ చా తప్పకుండా పాటించాలని ఆ యన వాహనదారులకు హితవు పలికారు.

# విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే వేటు తప్పదు

## గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో భాగంగా 31వ డివిజన్ పసుపు తోటలో స్థానిక కార్పొరేటర్ పెనుమత్స శిరీష సత్యం తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు సంక్షేమ బుక్ లెట్ లు అందజేయడం తో పాటుగా.. సంక్షేమ క్యాలెండర్ పై విస్తృత అవగాహన కల్పించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ప్రధాన డ్రెయిన్లు, కాల్వలను పరిశీలించారు. పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మురుగు కాలువలో పేరుకుపోయిన సిల్ట్ ను తక్షణమే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. అవసరమైన చోట్ల కాలువలపై సిమెంటు బిల్లలు ఏర్పాటు చేయాలన్నారు. మురుగునీటి పారుదల విషయంలో ఇంజనీరింగ్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో గొప్ప లక్ష్యంతో వార్డు సచివాలయాల వ్యవస్థను రూపొందించారని.. దీనిని దృష్టిలో ఉంచుకుని సచివాలయం కార్యదర్శులంతా సమర్థవంతంగా పనిచేయాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే వేటు తప్పదని హెచ్చరించారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో డబ్బులు చెల్లించి మోసపోయిన పలువురు టిడ్కో లబ్ధిదారులు ఎమ్మెల్యే మల్లాది విష్ణుని ఆశ్రయించారు. వారందరికీ న్యాయం చేస్తామని ఆయన హామీనిచ్చారు. చంద్రబాబు హయాంలో నగరంలో 5,341 మంది నుంచి బలవంతంగా వసూలు చేసిన రూ. 16 కోట్లను.. వారం, పది రోజుల్లోగా తిరిగి చెల్లిస్తామన్నారు. ఇందుకోసం లబ్ధిదారుల వ్యక్తిగత ఖాతాలను సేకరించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పలువురు చిరు వ్యాపారులతో ముచ్చటించారు, జగనన్న తోడు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వారందరికీ సూచించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు నందెపు జగదీష్, నాయకులు కనుగుల బాల, బెజ్జం రవి, పెరుమాళ్ల జయకర్, ఎస్.కె.బాబు, మానం వెంకటేశ్వరరావు, భోగాది మురళి, వెంకట్ రెడ్డి, గురవ శ్రీనివాసరావు, అంగిరేకుల విజయ్, జనార్ధన్, వీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్ట న్యాయ పోరాట సమన్మయ కమిటీ ఆధ్వర్యంలో జగనన్న బడుగు వికాసం పథకం ద్వారా ట్రాక్టర్ ను అందజేత



రాజానగరం : ప్రజాపాలన ప్రతినిధి:రాజానగరం నియోజకవర్గం తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ఇనుగంటి వారి పేట గ్రామానికి చెందిన నల్లి ముసలయ్య (పెద్ద) లబ్ధిదారునికి సమాచార హక్కు చట్ట న్యాయ పోరాట సమన్మయ కమిటీ ఆధ్వర్యంలో జగన్న బడుగు వికాసం పథకం లో 45 శాతం సబ్సిడీ లో సోనాలిక ట్రాక్టర్ ను అందించిన రాష్ట్ర కో ఆర్డినేటర్ చిడిపి స్టాలిన్ ,మరియు రాష్ట్ర యువజన అధ్యక్షులు సి.హెచ్ రాంబాబు, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు వై.రాజేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కె.రత్నకిషోర్ ఆయనకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీ.ఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలులో భాగంగా ఈ పథకం ధ్యారా బడుగు బలహీన వర్గాలకు మంచి అవకాశం ,ప్రతి లభిదారుడు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని,రానున్న రోజుల్లో మా సంస్థ ధ్యారా మరిన్ని సేవలు చేస్తాము ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నల్లి పెద్ద కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## నూతన వస్త్ర బహుకరణ వేడుకల్లో పాల్గొన్న వర్ల కుమార్ రాజా



పామర్రు ప్రజాపాలన ప్రతినిధి మార్చి4: పెనమలూరు నియోజకవర్గం కడవకొల్లు గ్రామంలో తమ్మలూరి రాజేష్ గారి కుమార్తె నూతన వస్త్ర బహుకరణ వేడుకల్లో పాల్గొన్న పామర్రు నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జ్ వర్ల కుమార్ రాజా వారితో పాటు నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,గ్రామా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలవరం పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్యే ముదునూరి



నరసాపురం, మార్చి 4 (ప్రజాపాలన ప్రతినిధి) : పోలవరం ప్రాజెక్టును మరియు పునరావాస కేంద్రాలను పరిశీలించేందుకు శుక్రవారం పోలవరం వచ్చిన ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి, మరియు కేంద్ర జలశక్తివనరుల శాఖా మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ తో కలిసి నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు పోలవరం పర్యటనలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా కేంద్ర జలశక్తివనరుల శాఖా మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ కు ముదునూరి ప్రసాదరాజును ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిచయం చేశారు.

# ఘనంగా జాతీయ భద్రత దినోత్సవం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి4:ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో జాతీయ భద్రత దినోత్సవాన్ని శుక్రవారం నెహ్రూచౌక్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ ఎస్ఐ ఎం హనుమంతరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు మరియు వాహనదారులకు కు సేఫ్టీ హెల్త్ మరియు పరిసరాల గురించి తెలియజేశారు.ముఖ్యముగా భద్రత కోసం చిన్న పిల్లలకు పెద్దలు వాహనములు ఇవ్వరాదని లైసెన్స్ లేకుండా తిరుగ రాదని మాస్కులు ధరించాలని హెల్మెట్లు ధరించాలని అవగాహన కల్పించారు అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి మాట్లాడుతూ ప్రజలు పోలీసులకు సహకరించాలని సామాజిక స్పృహ కలిగి ఉండాలని వివరించారు ఆ తరువాత ఈశ్వర్ వెంకటేశ్వరరావు తిరుపతయ్య తదితరులు భద్రత మీద ప్రసంగించారు వాహనములకు స్టిక్కరింగ్ వేసి వాహనదారులకు గులాబీ పూలను అందించారుట్రాఫిక్ ఎస్ఐ హనుమంతరావు గారిని శాలువాతో సత్కరించి పూల బోకే తో జ్ఞాపికతో ఘనముగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర్ వెంకటేశ్వరరావు తిరుపతయ్య అధ్య ప్రసాదు చింతా దుర్గ రామకృష్ణ మెరుగుమాల బ్రహ్మయ్య పి సత్యనారాయణ బొప్పన కుటుంబరావు ఆలీ గారు కోన రామారావు గారు ఆది నారాయణ రావు గారు పోలీసు సిబ్బంది మరియు ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏయూ వీసీ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



నరసాపురం, మార్చి 4 (ప్రజాపాలన ప్రతినిధి) : అనైతిక కార్యక్రమాలకు పాల్పడుతున్న ఆంధ్ర యూనివర్సిటీ వీసీ ని తక్షణమే రీకాల్ చేసి ప్రభుత్వం అతనిపై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తాడివాడ రమేష్ బాబు డిమాండ్ చేశారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలను విచారించి తగు చర్యలు తీసుకోవాలని, వీసీ ని వెంటనే రీకాల్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3వ తేదీన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, టీఎన్ఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్ మరియు ఏయూ పూర్వ విద్యార్థులు నిర్వహించిన చలో ఆంధ్రయూనివర్సిటీ కార్యక్రమంలో ప్రభుత్వం మరియు పోలీసులు వ్యవహరించిన తీరును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్, ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు జాన్సన్ బాబు, ఆచార్య జాన్ తదితరులు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శాంతియుత నిరసనకు దిగగా వారిని అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్యని ముందస్తుగా 49 మందిని అరెస్టు చేయడం దారుణమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఏయూ వీసీ ప్రసాద్ రెడ్డిపై ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోగా వీసీ దురాగతాలను అడ్డుకోవాలని నిరసనకు దిగితే అరెస్టులు చేయడం పిరికిపంద చర్యఅని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీసీని వెంటనే రీకాల్ చేయాలని, యూనివర్సిటీలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాలా శివరామకృష్ణ, టౌన్ ప్రెసిడెంట్ తిరుమాని హేమంత్ వర్మ, అధికార ప్రతినిధి పెండ్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్ లో చదువుతున్న 21 మంది విద్యార్థులు గన్నవరం ఎయిర్పోర్టుకు చేరిక




గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి04:బెంగుళూరు హైదరాబాద్ఎయిర్పోర్ట్ నుంచి ఉక్రెయిన్ లో చదువుతున్న 21 మంది విద్యార్థులు గన్నవరం ఎయిర్ పోర్ట్ కి చేరుకున్నారు విద్యార్థులను తమ తల్లిదండ్రులకు అప్పగించేందుకు రెవెన్యూ అధికారులు అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకుంటున్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రిప్రజెంటేటివ్ అధికారి రత్నాకర్ ని నియమించడం జరిగింది ఆ అధికారి విద్యార్థుల సమస్యలు తెలుసుకొని వాళ్ళ ఇళ్లకు వెళ్లే బాధ్యతలు తీసుకుంటున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు

## స్వచ్ఛ సర్వేక్షణ నూరు శాతం అమలు చేయాలి

కమిషనర్. డాక్టర్ ఎన్.రాధ




పొన్నూరు మార్చ్04( ప్రజా పాలన ప్రతినిధి) :స్వచ్ఛ సర్వేక్షణ 2022 కార్యక్రమాన్ని పొన్నూరు పట్టణంలో నూరు శాతం అమలయ్యేలా సిబ్బంది కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ రాధ సూచించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన సమావేశంలో ఆమె అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ భాగంలో పొన్నూరు పట్టణాన్ని ప్రథమ స్థానం నిలిపేందుకు సిబ్బంది ప్రజలను భాగస్వాములు చేయాలని ఆమె వివరించారు. పట్టణ ప్రజలకు స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం యాప్ తెలియజేసి వారు కూడా భాగస్వాములు అయ్యేవిధంగా వార్డు సెక్రటరీ లతోపాటు వాలంటీర్స్ మునిసిపల్ సిబ్బంది కృషి చేయాలని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమం పై సిబ్బందికి వివిధ అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నందూరు పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి గంగాభవాని



పొన్నూరు మార్చ్04( ప్రజా పలన ప్రతినిధి) :పొన్నూరు మండల పరిధి నందూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ను జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని గురువారం తనిఖీ చేశారు. పాఠశాల మౌలిక వసతులు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది జరుగు 10వ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని ఆమె సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై చేపడుతున్న కార్యక్రమాలను అమలు చేసే విధంగా సిబ్బంది కృషి చేయాలని ఆమె కోరారు. పాఠశాలలో వివిధ తరగతి గదులను ఆమె స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఉపాధ్యాయ సిబ్బంది కి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయభాస్కర్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పత్రికల్లో వచ్చిన కథనానికి స్పందించిన పోలీసులు



పెనుగంచిప్రోలు మార్చి 4 ప్రజాపాలన ప్రతినిధి: గ్రా మంలో వేంచేసి ఉన్న అతి పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్నతి రునాళ్ల మహోత్సవం ది:18-03-2022 నుంచి 22-03-2022 వరకు జరగనున్నది, ఈ క్రమంలో దేవస్థా నం వద్ద జెయింట్ వీల్ మరియు తదితర నిర్వహణ కు వేలంపాట నిర్వహించాగా అనిగండ్లపాడు గ్రామా నికి చెందిన బోశెట్టి. త్రినాద్ హెచ్ పాట దారునిగా ని లిచ్చారు,ప్రస్తుత పాట రూ.12,05,000/-, గత సంవ త్సరం రూ.3,46,000/-కాగా ఈ సంవత్సరం అమ్మ వారి కి రూ.8,59,000/- ఆదాయం చేకూరింది అని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె.శోభారాణి ప్రకటన విడుదల చేశారు,మరి గత సంవత్సరం గుత్తేదారు, అ మ్మవారి ప్రతిష్ఠకు భంగం కలిగే విధంగా అమ్మవారి దే వస్థానం ప్రాంగణంలో పేకాట నిర్వహించారని వార్తా ప త్రికల్లో వచ్చిన కథనానికి స్పందించిన పోలీసు అధి కా రులు పేకాట జరగకుండా చర్యలు తీసుకున్నారు ,ఈ సంవత్సరం దేవస్థానంవారు గుత్తేదారులకు అ మ్మవా రి ప్రతిష్ఠకు భంగం కలగకుండా,పేకాట లాంటి తదితర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా చర్యలు తీసుకుంటారా?,లేదా?అమ్మవారి ప్రతిష్ఠకు భంగం క లగకుండా చూస్తారా లేదా? వేచి చూడాలిసి ఉంది.

## ఎకో అంబాసిడర్ క్లబ్ ఆధ్వర్యంలో పీస్ ర్యాలీ



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : ఈరోజు విజయవాడ మేరీ స్టెల్లా కాలేజీ నందు ఎకో అంబాసిడర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పీస్ ర్యాలీ నిర్వహించారు. ప్రస్తుతం ప్రపంచంలో ఉన్న పరిస్థితులు శుభప్రదం కాదని భావితరాలకు శాంతి సందేశం అందించి అన్ని దేశాల మధ్య శాంతి సౌభ్రాతృత్వం నెలకొనే విధంగా ప్రతి ఒక్కరూ కాంక్షించాలని యుద్ధం ప్రపంచంలో మనుగడ లేకుండా చేస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సిస్టర్ జసింతా క్వాడ్రస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ స్లీవా, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇన్నాసియా , అనూహ్య, డాక్టర్ లిటిల్ ఫ్లవర్, ఇంటర్ మీడియట్ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ఎన్ సి సి ఆఫీసర్ శైలజ, మరియు 150 మంది విద్యార్థినులు "సే నో టు వార్ " "పీస్ టు వరల్డ్" అంటూ యుద్ధం కాదు పరిష్కారం అనే ప్లే కార్డ్స్ తో ర్యాలీ నిర్వహించారు.

## పొన్నూరు అంజుమన్ ఎ ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు మాము కి సన్మానం



పొన్నూరు మార్చ్04( ప్రజా పలన ప్రతినిధి) : పొన్నూరు నియోజ కవర్గ అంజు మాన్ ఏ ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు షేక్ మహమూద్ (మాము) కి గురువారం బాపట్ల అంజుమాన్ ఎ ఇస్లామియా కమిటీ సభ్యులు ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించి అభినందించారు. ముస్లిం సమాజ ఆర్థిక అభివృద్ధికి పరస్పర సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అధ్యక్షుడు షేక్ జిలాని కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాలీవుడ్ లో భీమ్లా హంగామా షురూ

టాలీవుడ్ సినిమాలు మునుపెన్నడూ లేని విధంగా ఇప్పుడు ఉత్తరాదిలో రికార్డుల మోత మోగిస్తున్నాయి. కనీసం ప్రమోషన్స్ చేయకపోయినా సరే సినిమా నచ్చిందా... అక్కడి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టేస్తున్నారు. దీంతో మన వాళ్లు ఉత్తరాది ప్రేక్షకుల కోసం హిందీలోనూ విడుదల చేయడం మొదలుపెట్టారు. ఇటీవల విడుదలై పుష్ప ఉత్తరాదిలో రూ. 100 కోట్లకు మించి వసూళ్లని రాబట్టడంతో ఇప్పుడు మన స్టార్ హీరోల దృష్టి ఉత్తరాదిపై పడింది. ఎలాంటి ప్రమోషన్స్ లేకుండా కేవలం మౌత్ టాక్ తో పుష్ప 100 కోట్లకు మించి వసూళ్లని రాబట్టడం విశేషం. ఈ నేపథ్యంలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ రానా తొలిసారి కలిసి నటంచిన హైవోల్టేజ్ యాక్షన్ డ్రామా భీమ్లానాయక్‌ని కూడా హిందీలో రిలీజ్ చేస్తున్నారు. ముందే పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్




చేయాలని ప్రయత్నించినా సమయం తక్కువగా వుండటంతో ఆలస్యంగా హిందీలో విడుదల చేస్తున్నారు. గత నెల 25న విడుదలైన భీమ్లానాయక్ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టడమే కాకుండా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. చాలా రోజుల తరువాత పవన్ మాస్ పాత్రలో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా నటించిన తీరు అభిమానులతో పాటు సగటు సినీ ప్రియుల్ని అమితంగా ఆకట్టుకుంది. తమన్ నేపథ్య సంగీతం పవన్ - రానా నువ్వా - నేనా అనే స్థాయిలో పోటీపడి నటించిన తీరు ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంటోంది. చాలా రోజుల తరువాత పవన్ నుంచి వచ్చిన మాస్ ఎంటర్ టైనర్ కావడంతో థియేటర్ల వద్ద జాతర మొదలైంది. ఇప్పటికే రికార్డు స్థాయిలో వసూళ్లని రాబట్టిన ఈ చిత్రాన్ని కొంత ఆలస్యంగా హిందీలో రిలీజ్ చేస్తున్నారు. ఈ మూవీని హిందీలో మోషన్ పిక్చర్స్ గ్రాండ్ మాస్టర్ బ్యానర్స్ పై సునీల్ షా రాజా సుబ్రమణియన్ సంయుక్తంగా విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హిందీ వెర్షన్ ని రిలీజ్ చేస్తున్న మేకర్స్ ట్రైలర్ ని విడుదల చేశారు. అయితే ఇందులో ట్విస్ట్ ఏంటంటే హిందీ వెర్షన్ ట్రైలర్ లో మూవీ రిలీజ్ డేట్ ని ప్రకటించకపోవడం గమనార్హం. తెలుగు లో సినిమా రిలీజై వారం దాటిన నేపథ్యంలో హిందీ వెర్షన్ ట్రైలర్ ని విడుదల చేశారు. అయితే హిందీలో ఎప్పుడు రిలీజ్ చేయబోతున్నారన్నది స్పష్టం చేయలేదు. రాధేశ్యామ్ రిలీజ్ నేపథ్యంలో రిలీజ్ డేట్ ని ప్రకటించలేదా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదిలా వుంటే ఈ మూవీ ఓటీటీ స్ట్రీమింగ్ హక్కుల్ని డిస్నీ ప్లస్ హాట్ స్టార్ తో కలిసి ఆహా సొంతం చేసుకుంది. మార్చిలో ఈ మూవీని స్ట్రీమింగ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భీమ్లానాయక్ హిందీ ట్రైలర్ విడుదల కావడం ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## గాలి తనయుడి ఎంట్రీ అదిరిందిగా

కర్ణాటక రాజకీయాల్లో సంచలనాలు సృష్టించిన సీనియర్ పొలిటీషియన్ గాలి జనార్థన్ రెడ్డి తనయుడు కిరీటి హీరోగా తెరంగేట్రం చేస్తున్నారు. ఈ యంగ్ అండ్ ఎనర్జిటిక్ ని హీరోగా పరిచయం చేస్తూ వారాహి చలన చిత్రం బ్యానర్ పై సాయి కొర్రపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాధాకృష్ణ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని శుక్రవారం




బెంగళూరులో లాంఛనంగా ప్రారంభించారు. అత్యంత గ్రాండ్ గా జరిగిన ఈ మూవీ ప్రారంభోత్సవానికి స్టార్ డైరెక్టర్ ఎస్. ఎస్. రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల అనంతరం చిత్రీకరించిన ముహూర్త సన్నివేశానికి క్లాప్ కొట్టారు. అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫిల్మ్ సెలబ్రిటీలతో పాటు కర్ణాటకకు చెందిన పాపులర్ పొలిటీషియన్స్ చాలా మంది పాల్గొన్నారు. అత్యంత బారీ బడ్జెట్ తో గాలీ జనార్థన్ రెడ్డి వారసుడు కిరీటి ఈ మూవీతో పరిచయం కాబోతున్నాడు. కమర్షియల్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ఈ శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కిరీటి ఇంట్రడక్షన్ కి సంబంధించిన గ్లింప్స్ని మేకర్స్ విడుదల చేశారు. ఇంట్రడక్షన్ వీడియో చాలా ఇంప్రెసీవ్ గా వుంది. హీరో కిరీటి రోడ్ పై స్కేటింగ్ చేస్తూ వెళుతూ ఓ పాపని కాపాడే సన్నివేశాల్ని చాలా స్టైలిష్ గా చూపించారు. ఎంట్రీ వీడియోలో కిరీటి నటించిన తీరు అనుభవం వున్న కమర్షియల్ హీరోలా వుందని అప్పుడే కామెంట్ లు వినిపిస్తున్నాయి. చిన్న పాపని కాపాడుతూ లైఫ్ రిస్క్ చేసిన హీరో గాల్లో తేలుతూ అదిరిపోయే టైమింగ్ తో ఓ లేడీకి గులాబీని అందించిన తీరు కూడా హైలైట్ గా నిలిచింది. అత్యంత భారీ స్థాయిలో కమర్షియల్ లవ్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న ఈ చిత్రంలో కిరీటికి జోడీగా పెళ్లి సందడి ఫేమ్ శ్రీలీల నటించనుంది. అంతే కాకుండా బొమ్మరిల్లు హాసిని జెనీలియా ఓ కీలక పాత్రలో నటిస్తూ ఈ మూవీ ద్వారా రీఎంట్రీ ఇస్తుండటం విశేషం. అంతే కాకుండా కన్నడ క్రేజీ స్టార్ డా. వి. రవి చంద్ర కూడా కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ వర్క్ చేస్తున్నారు. ఈ చిత్రానికి దేవి శ్రీప్రసాద్ సంగీతం స్టంట్స్ పీటర్ హెయిన్ కెమెరా బాహుబలి ఫేమ్ కె. సెంథిల్ కుమార్ ప్రొడక్షన్ డిజైనర్ రవీందర్ .

### ఆది సాయి కుమార్ తో టాలెంటెడ్ దర్శక నిర్మాత ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్.!

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోస్ లో సీనియర్ హీరో సాయి కుమార్ తనయుడు ఆది సాయి కుమార్ కూడా ఒకడు. ఎప్పటికప్పుడు కొత్త సబ్జెక్టులు ట్రై చేస్తూ వస్తున్న ఆది ఇప్పుడు మరిన్ని ప్రాజెక్ట్స్ తో సిద్ధం అవుతున్నాడు. మరి అలా లేటెస్ట్ గా ఇప్పుడు సరికొత్త ప్రాజెక్ట్ అనౌన్స్ కావడం జరిగింది. మంచి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు తీసే ఫిల్మ్ మేకర్ రాధా మోహన్ ప్రొడక్షన్ బ్యానర్ శ్రీ సత్య సాయి ఆర్ట్స్ లో ప్రొడక్షన్ 10 గా ఇప్పుడు అనౌన్స్ చేసారు. నూతన దర్శకుడు ఫణి కృష్ణ సిరికి తెరకెక్కించున్న ఈ సినిమా సాలిడ్ స్క్రిప్ట్ తో ఉండనున్నట్టు తెలుస్తుంది. మరి ఈ సినిమా విషయంలో నిర్మాత రాధా మోహన్ మాట్లాడుతూ ఫణి ఈ సినిమా స్క్రిప్ట్ తో నా దగ్గరకి రాగా తన స్క్రిప్ట్ తో చాలా ఇంప్రెస్ అయ్యానని, అలాగే ఈ సినిమాకి ఆది ఒకడే కరెక్ట్ గా సరిపోతాడని తనని సంప్రదించడం జరిగింది అని తెలిపారు. అలాగే షూటింగ్ కూడా ఆల్రెడీ స్టార్ట్ అయ్యింది, మంచి కాస్ట్ అండ్ క్రూ దొరకడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇక ఈ సినిమాకి సాంకేతిక వర్గం : బ్యానర్: శ్రీ సత్యసాయి ఆర్ట్స్, నిర్మాత: కేకే రాధామోహన్, రచయిత, దర్శకుడు: ఫణి కృష్ణ, సంగీతం: ధ్రువన్, డిఓపి: సతీష్ ముత్యాల, ఎడిటర్: జి సత్య, కళ: కె రమేష్, యాక్షన్: రామ కృష్ణ, కొరియోగ్రఫీ: జిత్తు, పి ఆర్ ఓ: వంశీ-శేఖర్ లు అందిస్తున్నారు.

# యంగ్ హీరోతో సమంత రొమాన్స్!

సమంత కెరీర్ మళ్లీ ఊపందుకున్న సంగతి తెలిసిందే. నాగచైతన్యతో విడాకుల తర్వాత సామ్ వేగం మరింత పుంజుకుంది. డివోర్స్ అనంతరం పుష్ప లో ఊ అంటావా మావ ఊఊ అంటావా మావ అంటూ యువతని ఓ ఊపు ఊపేసింది. ఈ ఒక్క పాటతో సమంత మళ్లీ యువత దృష్టిని ఆకర్షించింది. పెళ్లైన హీరోయిన్ అనే ముద్రని ఈ పాటతో చెరుపుకునే ప్రయత్నం చేసింది. ఇక లేడీ ఓరియేంటెడ్ చిత్రాలతోనూ సమంత దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే గుణశేఖర్ దర్శకత్వంలో శాకుంతలం చిత్రీకరణ పూర్తిచేసింది. త్వరలో ఆ సినిమా రిలీజ్ కానుంద. శాకుంతలంతో సమంతకి ప్రత్యేకమైన గుర్తింపు దక్కుతుందని అంచనాలున్నాయి. ఇక యశోద అనే మరో థ్రిల్లర్ సామ్ మెయిన్ లీడ్ లో తెలుగు..తమిళ్ లో తెరకెక్కుతోంది. ఇలా ఓవైపు ఉమెన్ సింట్రిక్ చిత్రాలతో దూసుకుపోతూనే మరోవైపు సోలో హీరోయిన్ గాను సమంత సత్తా చాటుతోంది. అగ్ర హీరో సరసన వచ్చిన ఏ అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. ప్రస్తుతం పలు ప్రాజెక్ట్ లు చర్చల్లో దశలో ఉన్నాయి. తాజాగా సమంత విజయ్ దేవరకొండ కొత్త ప్రాజెక్టోనూ అవకాశం అందుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. విజయ్ హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా పలువురి భామల పేర్లు పరిశీలన అనంతరం బాలీవుడ్ నటి కియారా అద్వాణీని ఎంపిక చేసారు. అయితే ఈ ప్రాజెక్ట్ ఇంకా చర్చల దశలోనే ఉందని సమాచారం. మరోవైపు పూరి జగన్నాథ్ జనగణమన చిత్రంలో విజయ్ నటిస్తున్నాడు. ప్రస్తుతం లోకేషన్ల వేట సాగుతోంది. ఏప్రిల్ లో చిత్రం సెట్స్ పైకి వెళ్తుందని ప్రచారం సాగుతోంది.



అయితే ఇవేవి ఇంకా అధికారికం కాదు. ఈ నేపథ్యంలో ఈ రెండు సినిమాల గ్యాప్ లో విజయ్ ఓ సినిమా చేయనున్నాడని ప్రచారం సాగుతోంది. అందులో హీరోయిన్ గా సమంతని ఎంపిక చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈప్రాజెక్ట్ కి సంబంధించిన పూర్తి వివరాలు అతి త్వరలోనే రిలీజ్ అవుతాయని టాక్ వినిపిస్తోంది. మరి ఇందులో వాస్తవం ఏంటో తేలాలి. శివ నిర్వాణ..పూరి లాంటి స్టార్లు మేకర్లు లైన్ లో ఉండగా కొత్తగా ఈప్రాజెక్ట్ తెరపైకి రావడం ఆశ్చర్యకరమైన అంశం. అదే నిజమైతే సమంత తెరని పంచుకోవడం విజయ్ కి రెండవ సారి అవుతుంద. గతంలో మహానటి చిత్రంలో క్యామియో పాత్రల్లో నటించారు. అవి కేవలం అతిధి పాత్రలే. కాంబినేషన్ నిజమే అయితే సమంత-విజయ్ మధ్య రొమాంటిక్ యాంగిల్ కూడా బయటకు వస్తుంది.

# ముంబై టు చెన్నై.. విక్రమాధిత్య హుషారు

ప్రభాస్.. రాధాకృష్ణల కాంబోలో రూపొందిన 'రాధేశ్యామ్' సినిమా కోసం అభిమానులు సుదీర్ఘ కాలంగా వెయిట్ చేస్తూనే ఉన్నారు. అదుగో ఇదుగో అంటూ కరోనా పేరు చెప్పి.. అంతకు ముందు మరేదో కారణం చెప్పి వాయిదాల మీద వాయిదాలు వేశారు. సంక్రాంతికి విడుదల అవ్వాల్సిన రాధేశ్యామ్ ను అడ్డుకున్న కరోనా ఇప్పుడు కనిపించకుండా పోయింది. దాంతో రాధేశ్యామ్ వెంటనే బాక్సాఫీస్ వార్ కు సిద్దం అయ్యింది. విక్రమాధిత్య అనే ఒక జోతిష్యుడిగా ప్రభాస్ ఈ సినిమా లో కనిపించబోతున్నాడు. విధి రాతను ఎదురించేందుకు ప్రయత్నించగా ఏం జరుగుతుంది అనే కాన్సెప్ట్ తో ఒక అందమైన ప్రేమ కావ్యంలా ఈ సినిమాను రూపొందించినట్లుగా దర్శకుడు రాధాకృష్ణ చెబుతున్నాడు. అన్ని వర్గాల ప్రేక్షకులను మరియు ప్రభాస్ పాన్ ఇండియా పాన్స్ ను కూడా ఈ సినిమా ఆకట్టుకుంటుంది అనే నమ్మకంతో ప్రతి ఒక్కరు ఉన్నారు. సినిమా విడుదలకు మరో వారం రోజుల సమయం ఉండటంతో ప్రమోషన్ కార్యక్రమాల జోరు పెంచారు. రెండు రోజుల పాటు ముంబైలో సందడి చేసిన ప్రభాస్ మరియు పూజా హెగ్డే లు ఇప్పుడు చెన్నై లో ల్యాండ్ అయ్యారు. చెన్నై లో మీడియా సమావేశాలతో పాటు ఇంటర్వ్యూలతో బిజీ బిజీగా ఉండబోతున్నారు. చెన్నై లో కూడా దాదాపుగా రెండు రోజుల పాటు రాధేశ్యామ్ టీమ్ సందడి చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో విపరీతమైన బజ్ ను క్రియేట్ చేయడం లో ఇప్పటికే సక్సెస్ అయిన రాధేశ్యామ్ తప్పకుండా ప్రతి రాష్ట్రంలో కూడా భారీగా వసూళ్లను దక్కించుకోవడం ఖాయం అనే నమ్మకంతో బయ్యర్లు నమ్మకంతో ఉన్నారు. ఈ సమయంలో సినిమా ప్రమోషన్ కార్యక్రమాలతో మరింత పీక్స్ కు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. రాధేశ్యామ్ సినిమా లో ప్రభాస్ కు జోడీగా పూజా హెగ్డే నటించిన విషయం తెల్సిందే. షూటింగ్ సమయంలో ఆమె తో యూనిట్ సభ్యులకు విభేదాలు తలెత్తాయి అనే పుకార్లు షికార్లు చేశాయి. కాని అవేవి నిజం కాదు అంటూ పూజా హెగ్డే ప్రభాస్ తో కలిసి సరదాగా సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటుంది. ప్రభాస్ మరియు పూజాలు కలిసి ముంబైలో సందడి చేశారు.. ఇప్పుడు చెన్నై లో ఆ తర్వాత హైదరాబాద్ లో మీడియా ముందుకు రాబోతున్నారు. ప్రభాస్ సాహో తర్వాత సుదీర్ఘ గ్యాప్ తీసుకుని ఈ సినిమా తో రాబోతున్నాడు. అయితే రాధేశ్యామ్ తర్వాత మాత్రం ఏమాత్రం గ్యాప్ ఉండబోవడం లేదు. ఇప్పటికే ప్రభాస్ సినిమా లు ఆదిపురుష్.. సలార్.. రాజా డీలక్స్.. ప్రాజెక్ట్ కే.. స్పిరిట్ ఇలా బ్యాక్ టు బ్యాక్ సినిమా లు క్యూ లో ఉన్నాయి. ఈ ఏడాది లో రాధేశ్యామ్ తో పాటు మరో సినిమా లేదా రెండు సినిమా లు కూడా విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది కూడా రెండు లేదా మూడు సినిమాలు విడుదల



అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రభాస్ అభిమానులకు రాబోయే రెండు మూడు ఏళ్లు పండుగే అనడంలో సందేహం లేదు.

### సూపర్ స్టార్ "కళావతి" కి 60 మిలియన్ వ్యూస్!

సూపర్ స్టార్ మహేష్ బాబు, కీర్తీ సురేష్ జంటగా నటిస్తున్న చిత్రం సర్కారు వారి పాట. పరశురామ్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న ఈ చిత్రం ను మైత్రి మూవీ మేకర్స్, ఎంటర్ టైన్మెంట్స్ మరియు 14 రీల్స్ ప్లస్ పతాకం పై నిర్మిస్తున్నారు. మహేష్ బాబు హీరోగా నటిస్తున్న ఈ చిత్రం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార




చిత్రాలకి సెన్సేషన్ రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రం నుండి కళావతి పాటను చిత్ర యూనిట్ విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ పాటకు సోషల్ మీడియా లో విపరీతమైన క్రేజ్ వచ్చింది. రీల్స్ సైతం 100కే కి పైగా రావడం విశేషం. అయితే ఈ సాంగ్ ఇప్పుడు యూ ట్యూబ్ లో భారీ వ్యూస్ తో దూసుకు పోతుంది. ఇప్పటి వరకూ 60 మిలియన్స్ కి పైగా వ్యూస్ వచ్చాయి. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని మే 12, 2022 న విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి..
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ(అంబేద్కర్ టీవీ) ఛానల్
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com